నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 28 నవంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 37
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం త్రయోదశి పూర్తి, చిత్త ఉ.7.49 వరకు వర్జ్యం మ.1.59 నుంచి 3.45 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 4.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.37 వరకు తిరిగి మ.2.21 నుంచి 3.06 వరకు

## పార్లమెంట్‌లో రగడ

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదైన వ్యవహారంపై చర్చ జరపాలని కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది.


6 లో

- అదానీ వ్యవహారం.. పార్లమెంట్‌లో కొనసాగుతోంది
- వాయిదాల పర్వం
- అదానీని అరెస్టు చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్
- సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడి చట్టాలపై చర్చ

## ప్రధాని మోడీతో రాష్ట్ర బిజెపి ఎంపీలు భేటీ



- తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వచ్చేలా కష్టపడండి
- ఎంపీలకు దిశా నిర్దేశం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోడీతో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్లమెంట్ సభ్యులు బేటి అయ్యారు. ఈ భేటీలో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తో పాటు పలువురు ఎంపీలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన నరేంద్ర మోడీ ఎంపీలకు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిష్ట గురించి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం తెలిపారని తెలిసింది.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- భారీగా లాభపడ్డ అదానీ పోర్ట్స్
- 230 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 80 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 6 శాతానికిపైగా లాభపడ్డ అదానీ పోర్ట్స్ షేరు విలువ

## ఇస్కాన్‌ను నిషేధించండి


6 లో

- బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్
- ఇప్పటికే చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని అరెస్టు చేసిన బంగ్లాదేశ్ పోలీసులు


## సీఎం రేవంత్‌ని కలిసిన ట్రైని ఐపీఎస్‌లు



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని తెలంగాణ కేడర్ 2023–24 బ్యాచ్‌ల ట్రైనీ ఐపీఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు.

## త్వరలో సాగునీటి సంఘాలు
## కో-ఆపరేటివ్ ఎన్నికలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- పార్టీ సభ్యత్వ నమోదులో ఇప్పటివరకు 52.45 లక్షల మంది సభ్యత్వం
- గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం టెలికాన్ఫరెన్స్
- మొదటి పది స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల నేతలకు అభినందనలు
- పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నాం
- నారావారి పల్లె చేరుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు. మంత్రి నారా లోకేష్‌లు
- స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని


2 లో

## ఈగల్ పేరుతో యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్

- ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- ముఖ్యమంత్రి చేతులమీదుగా ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్ ఆవిష్కరణ
- జాయింట్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి రవాణా మార్గాలపై డేగకన్ను
- గంజాయి సాగు, సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం
- గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల సబ్ కమిటీ భేటీలో హోంమంత్రి అనిత

గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు 'ఈగల్' పేరును నిర్ణయించినట్లు హోంమంత్రి వంగపూడి అనిత వెల్లడించారు. అక్రమ, అసాంఘిక, సంఘ విద్రోహ శక్తుల పీచమణిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పేరును సరిగ్గా సూచించారని హోంమంత్రి పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో బుధవారం జరిగిన మంత్రుల సబ్ కమిటీలో హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. గంజాయి సాగు, సరఫరాపై ఉక్కుపాదం మోపేలా ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.


2 లో

## మంత్రుల మధ్య విభేదాలు లేవు

- సుదీర్ఘ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పీకడం ఎవరి తరం కాదు
- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు
- బిఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా ఇచ్చారు
- అయినప్పటికీ మా ప్రభుత్వాన్ని పూలుస్తామంటున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉపయోగిస్తున్న భాషపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారంటూ ఆయన మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇష్టా గోష్టిగా మాట్లాడారు. కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో.ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పట్టుకొని కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


3 లో

## సీఎం సాబ్ సమాధానం చెప్పండి రేవంత్‌కు కిషన్ రెడ్డి ప్రశ్నలు


3 లో

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద సీరియస్ అయ్యారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- సమాధానాలు చెప్పాల్సిందేనంటూ ఆయనకు పలు ప్రశ్నలు వేశారు
- హామీలు మరిచారు
- ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా
- సీఎం సాబ్ సమాధానం చెప్పండి.. రేవంత్‌కు కిషన్ రెడ్డి ప్రశ్నలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బీజేపీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతో కలసి మోడీ దగ్గరకు వెళ్లారు కిషన్ రెడ్డి ఈ భేటీ విశేషాలను ఆయన ప్రెస్ మీట్‌లో పంచుకున్నారు.

సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




రాంగోపాల్ వర్మ వ్యూహంలో మనం చిక్కుకున్నామేమో సార్

## ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా కాల్పుల విరమణ


6 లో

- అంగీకరించిన ప్రధాని బెంజమిన్ నెతన్యాహు
- శాంతి పునరుద్ధరణ జరుగుతుందని భారత్ ఆశాభావం

ఏడాదికి పైగా యుద్ధంతో నలిగిపోతున్న పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దీనిపై భారత్ స్పందించింది.

## ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతులకు సింగిల్ విండో విధానం

**కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు డిప్యూటీ సీఎం వివరాలు వెల్లడి**

ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగి ల్ విండో విధానానికి మార్చా లని, దీని ద్వారా అంతర్జా తీయ స్థాయిలో నిర్వహించే ఈ వేలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కు తెలియచేశారు.


2 లో

## పదవులకు అడ్డాగా భీమవరం


2 లో

- జాతీయ స్థాయిలో ప్రాధాన్యత
- మోడీ మంత్రి వర్గంలో శ్రీనివాస వర్మకు స్థానం

రాజకీయాలకు నెలవైన భీమవరం ఇప్పుడు రాజకీయ పదవులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఒక ప్రాంతానికి ఒక పదవి రావడమే గగనం. అలాంటిది భీమవరానికి ఇప్పుడు ఏకంగా ఆరు అత్యంత కీలకమైన పదవులు లభించాయి.

## ఐటిడిఆర్ తరహాలో అభివృద్ధి చేయండి

- తెలంగాణలో ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం
- మేడ్చల్ జిల్లాలో 40 ఎకరాలు కేటాయించాం
- సాంకేతికంగా ఫీల్డ్ శిక్షణకు నిధులు ఇవ్వండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


3 లో

తెలంగాణలో రవాణా శాఖ వాహన సారథికి మారడం, వాహన స్క్రాపింగ్ సౌకర్యాల ఏర్పాటు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశా లల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కుల ఏర్పాటు రోడ్డు భద్రత అనేక కార్యక్రమాలు చేపడుతోంది.

## ఈవీఎంలకు వ్యతిరేకంగా నిరసనలు


6 లో

- అన్ని పార్టీలకు కాంగ్రెస్ ఆహ్వానం!
- మహారాష్ట్ర ఎన్నికల్లో అనూహ్య ఫలితాలకు ఈవిఎంలే కారణం
- ఎన్నికల్లో ఈవిఎం మెషీన్ల ట్యాంపరింగ్ జరిగిందంటున్న మహావికాస్ అఘాడీ కూటమి
- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కోర్టును ఆశ్రయించాలని యోచన



# రాజ్యాంగం రక్షించుకోకపోతే బానిసత్వమే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ను రక్షించికోకపోతే బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ ఆఫీస్ ఇండియా అడ్వకేట్. వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. 75 వ భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు.ముందు జిల్లా కోర్ట్ దగ్గర లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు. రాజ్యాంగం కల్పించిన జీవన. మానవ హక్కులను ఎన్ డి ఏ నరేంద్ర మోడీ. తెలంగాణ లోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ లు కాలరా స్తున్నారని ఆరోపణలు చేసారు. రాజ్యాంగం ను రక్షించికపోతే బౌషత్ లేదన్నారు. దేశ సంపద లు. ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ అ%ా%బాని. ఆదాని లకు ధారధతం చేయడం. రిజర్వేషన్ లు రద్దు చేయడం. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం. దళిత బహుజన జాతుల పౌర. మానవ హక్కులను. చట్టాలను రద్దు చేయడం వంటి చర్యలు తో అణగారిన రాజ్యాంగ హక్కుల పైన దాడిచేయడం ద్వారా అంబేద్కర్ రాజ్యాంగం స్థానం లో సనాతన మను ధర్మ వర్ణ. కుల వివక్షత రాజ్యాంగం ను తీసికొని రావడానికి బీజేపీ కేంద్ర సర్కార్. రాష్ట్ర సర్కార్ లు కుట్రలు చేసారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రక్షించికోవడానికి పౌర సమాజం మనువాద దోపిడీ పాలకులు పైన పోరాటం చేయాలన్నారు. దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 30 నుండి జనవరి 26 వరకూ జరిగే అంబేద్కర్ రాజ్యాంగం రక్షణ ఆందోళన సభ లను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాగి రాజేష్ ముదిరాజ్. పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మాతంగి హనుమయ్య. పార్టీ నాయకులు మహమ్మద్ చాంద్ పాషా. చిప్పరి కరుణాకర్. పిట్ల ఈశ్వర్.నిచ్చికోల రాంచందర్. మాలమహానాడు జాతీయ కమిటీ సభ్యులు నీరటి శంకర్. పులి రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల మధ్య విభేదాలు లేవు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉపయోగిస్తున్న భాషపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారంటూ ఆయన మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ ఇష్టా గోష్టిగా మాట్లాడారు. కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో.ఎందుకు

- సుదీర్ఘ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పీకడం ఎవరి తరం కాదు
- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు
- బిఆర్ఎస్ కు ప్రతిపక్ష హెూదా ఇచ్చారు
- అయినప్పటికీ మా ప్రభుత్వాన్ని పూలుస్తామంటున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు
- ప్రభుత్వంపై విమర్శల కోసం హరీష్ కేటీఆర్ పోటీ పడుతున్నారు
- కేటీఆర్ వాడుతున్న భాషపై అభ్యంతరం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పట్టుకొని కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వంపై ఆయన ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతు న్నా ్న్నారు. ఇక జిల్లా కలెక్టర్లపై సైతం ఆయన అదే విధంగా మాట్లాడుతు న్నారని గుర్తు చేశారు. కేటీఆర్ మాట్లాడుతున్న మాటలతో ఆయన మైండ్ సెట్‌ను మనం అర్థం చేసు కోవచ్చునని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలోని ఎమ్మెల్యేలంతా తమతో టచ్‌లో ఉన్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. అసెంబ్లీకి వచ్చి తన రోల్ ప్లే చేస్తారని ఆయన ఆశాభా వం వ్యక్తం చేశారు. అయితే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని మం త్రుల మధ్య అభిప్రాయ భేదాలు లేవని చెప్పారు. తమవి అన్ని ఉమ్మడి నిర్ణయాలేనని ఆయన స్పష్టం చేశారు. కొత్త నేతలు వచ్చినప్పుడు కొన్ని రోజులు పాత.. కొత్త సమస్యలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పీకడం ఎవరి తరం కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క స్పష్టం చేశారు. గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటరు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఇక బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారు. ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో పలు పథకాలు అమలు చేయడంలో రేవంత్ సర్కార్ తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. ఆ క్రమంలో రైతు బంధు పథకంలో పలువురికి నగదు రుణ మాఫీ కావడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. అలాగే ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు కాస్తా ఘాటుగా నిలదీస్తున్నారు. అందులో కేటీఆర్‌తోపాటు హరీశ్ రావు ముందు వరుసలో ఉంటారు. ఇక కేటీఆర్ అయితే.. మీడియా ముందే కాదు సోషల్ మీడియా ముందు సైతం చాలా యాక్టివ్‌గా ఉంటారు. వెంటనే స్పందిస్తారు. ఆ క్రమంలో పలు సందర్భాల్లో ఆయన చాలా ఘాటుగా స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై విధంగా స్పందించారు.

# ఏం ఉద్ధరించారని సంబురాలు

- హామీల అమలులో సీఎం విఫలం
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని, అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా చేయూత పింఛన్ మొత్తం ఎందుకు పెంచలేదని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని, అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా చేయూత పింఛన్ మొత్తం ఎందుకు పెంచలేదని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాది ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్నిరకాల పింఛన్లను పెంచేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద చేయూత పింఛన్‌దారుల మహాధర్నాలో ఆయన మాట్లాడారు. ఏం ఉద్ధరించారని సంబురాలు చేసుకుంటారని, డిసెంబరు 2 కల్లా అన్నిరకాల పింఛన్లు పెంచకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామన్నారు. డిసెంబరు 9న కాంగ్రెస్ సంబురాలు జరుపుకుంటే.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమను మోసం చేసినందుకు నిరసన కార్యక్రమాలతోపాటు కలెక్టర్ కార్యాలయాలను దిగ్బంధించాలని పింఛన్‌దారులకు పిలుపుని చ్చారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, దివ్యాంగులకు అన్ని ప్రభుత్వ శాఖల్లో నాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వీహె చ్‌పీఎస్ అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అధ్యక్ష త వహించిన ఈ ధర్నాలో గోపా ల్‌రావు, అందె రాంబాబు, సత్యనారాయణ, సామినేని భవానీచౌదరి, మంగ మ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు, అధికసంఖ్యలో పింఛన్‌దారులు పాల్గొన్నారు.

# ఐటిడిఆర్ తరహాలో అభివృద్ధి చేయండి

- తెలంగాణలో ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం
- మేడ్చల్ జిల్లాలో 40 ఎకరాలు కేటాయించాం
- సాంకేతికంగా ఫీల్డ్ శిక్షణకు నిధులు ఇవ్వండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

న్యూ ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణలో రవాణా శాఖ వాహన సారథికి మారడం, వాహన స్క్రాపింగ్ సౌకర్యాల ఏర్పాటు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కుల ఏర్పాటు రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను నిర్వహించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. రెండు రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ కేంద్రాలు ఇప్పటికే ఆమోదించబడ్డాయనీ, 37 (ముప్పై ఏడు) ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్నెస్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి పరిపాలనా అనుమతి ఇవ్వబడిందనీ మంత్రికి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను దత్తత తీసుకోవడాన్ని ప్రోత్సహించడానికి, తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు చేసిన రిజిస్టర్ చేయబడిన వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర ప్రభుత్వం ఈ కింది అంశాలపై సహాయం చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ నీ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాం అక్కడ ఈ కింది వాటికి అనుమతి ఇవ్వాలనీ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఐ డి టి ఆర్ తరహాలో 15వ ఫైనాన్స్ కమిషన్ కింద హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాలో డ్రైవర్లకు చాలా శిక్షణ అవసరం ఉన్నందున ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలనీ విజ్ఞప్తి చేశారు. బహుళ-లేన్ ఆటోమేటిక్ వెహికల్స్ ఫిట్నెస్ టెస్టింగ్ స్టేషన్ను నిర్మించడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. రోడ్ సేఫ్టీ కోసం పబ్లిక్ వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ అమలు కోసం ఈ-చలాన్ల ఆటో జనరేషన్ ద్వారా జాతీయ రహదారులు రాష్ట్ర రహదారులను గుర్తించాలనీ కోరారు. వాహన్, సారథి సాఫ్ట్వేర్లకు బదిలీ చేయడం - డిపార్ట్మెంట్ వాహనం డేటాను ఎన్ఐసి నిర్వహించే నేషనల్ రిజిస్ట్రర్కి పోర్ట్ చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఎన్ఐసి ద్వారా వాహన్/సారథి అమలుకు అనుమతిని ఇచ్చింది. దీని కోసం ప్రత్యేక బృందాన్ని ఉంచాలని ఎన్ఐసి ని ఆదేశించవచ్చు, తద్వారా పోర్టింగ్ వేగంగా డేటాను కోల్పోకుండా చేయవచ్చు. ఎంబిఐ, ఏఎంవిఐ నాణ్యమైన సాంకేతికంగా ఫీల్డ్ శిక్షణ ఇవ్వడానికి నిధులు మంజూరు చేయాలనీ, ఈ వీ ఛార్జింగ్ స్టేషన్ల స్థాపనకు భారీ డిమాండ్ మరియు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని సహకరించాలనీ కోరారు. అందుబాటులో ఉన్న 21 డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్లను ఆటోమేట్ చేయడానికి మద్దతు ఇవ్వాలని



విజ్ఞప్తి చేశారు. పారదర్శకంగా సాంకేతికతతో నడిచే వేగవంతమైన పరీక్ష కోసం 21 డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేయాలనీ కోరారు.

## సరిహద్దులు గుర్తించే వరకు

# ఎలాంటి నిర్మాణాలు చేయకండి

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సరిహద్దులు గుర్తించేంతవరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని హైడ్రా కమీషనర్ రంగనాథ్ భవన నిర్మాణదారులను బిల్డర్లకు సూచించా రు. మాదాపూర్ ఈదులకుంట చెరువుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీ లించారు. ఖానామెట్ విలేజ్ లో 6.5 గుంటల విస్తీర్ణం లో విస్తరించి ఉన్న ఈదుల కుంట చెరువు శిఖాన్ని పూడ్చివేసి కొంత మంది బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువులోకి వర్షం నీటిని మోసుకువచ్చే నాలాను దారి మళ్లించి బిల్డర్లు కబ్జా చేసినట్లు తెలుసుకున్నారు. పక్కన ఉన్న పట్ట భూమి సర్వే నెంబర్ తో డాక్యుమెంట్ సృష్టించి చెరువులో అనుమతులు తీసుకున్నారని.. అక్రమ అనుమతులతో బిల్డర్లు చెరువులో నిర్మాణాలు చేపట్టారని హైడ్రా కమిషనర్ గుర్తించారు. కూకట్పల్లి శేరిలింగంపల్లి రెవెన్యూ సరిహద్దుల్లో ఉన్న ఈదుల కుంటను సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడా లని అధికారులకు రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఆక్రమ ణలు చేసిన అక్రమార్కుల పాలిట హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిం దే. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. భారీ యంత్రాలతో అక్రమంగా నిర్మాణించిన కట్టడా లను హైడ్రా సిబ్బంది నేల మట్టం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన తెలంగాణ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేస్తూ జీవో 99ను తీసుకువచ్చింది. రాష్ట్ర చరిత్రలోనే మూడున్నర నెలల వ్యవధిలో దాదాపు 300కు పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది.

# సీఎం సాబ్ సమాధానం చెప్పండి రేవంత్‌కు కిషన్ రెడ్డి ప్రశ్నలు



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద సీరియస్ అయ్యారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- సమాధానాలు చెప్పాల్సిందేనంటూ ఆయనకు పలు ప్రశ్నలు వేశారు
- హామీలు మరిచారు
- ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా
- సీఎం సాబ్ సమాధానం చెప్పండి.. రేవంత్‌కు కిషన్ రెడ్డి ప్రశ్నలు

న్యూఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బీజేపీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతో కలసి మోడీ దగ్గరకు వెళ్లారు కిషన్ రెడ్డి. ఈ భేటీ విశేషాలను ఆయన ప్రెస్ మీట్‌లో పంచుకున్నారు. తమకు కలిసే అవకాశం ఇవ్వాలని గత పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధానిని రిక్వెస్ట్ చేశామన్నారు కిషన్ రెడ్డి. ఇవాళ మోడీ టైమ్ ఇచ్చారని రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని ఆయన అడిగి తెలుసుకున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రాజెక్టుల అమలు కోసం సమర్థవంతంగా, ప్రోయాక్టివ్‌గా పనిచేయాలని ప్రధాని మోడీ సూచించార ని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రజాసమస్యల మీద ఎప్పుడూ దృష్టి పెట్టాలని.. ప్రభుత్వంతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు ప్రశ్నలు వేశారు కిషన్ రెడ్డి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని క్వశ్చన్ చేశారు.సీఎం సంబంధం లేని విషయాలు మాట్లాడుతు న్నారని విమర్శించారు. అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని సీరియస్ అయ్యారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంప్రదాయా న్ని ఈ ముఖ్యమంత్రి కూడా కొనసాగిస్తు న్నారని దుయ్యబట్టారు.రేవంత్ సర్కారు ఏడాది కాలం పూర్తి చేసుకుందని.. ఇకనైనా నిర్మాణాత్మకంగా వ్యవహరిం చాలని కిషన్ రెడ్డి సూచించారు. పాలన మీద దృష్టి పెట్టాలని తెలిపారు. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారో పణల వల్ల తెలంగాణ నష్టపోతోందని పేర్కొన్నారు. గతం లోని బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని ఫైర్ అయ్యారు కిషన్ రెడ్డి. హామీల అమలులో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైం దన్నారు. తూతూమంత్రంగా అమలు చేసినట్లు నటిస్తున్నా రని విమర్శించారు. ఇంతవరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా రాలేదని.. ఎందుకు ఇవ్వలేదని క్వశ్చన్ చేశారు. రైతులు, కూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు కిషన్ రెడ్డి. ఈ ప్రశ్నలకు రేవంత్ సమాధానం చెప్పి తీరాలన్నారు.

# సీఎం రేవంత్ సోదరుని కుమార్తె వివాహం

## హాజరైన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ శంషాబాద్ లోని జిఎంఆర్ అరీనా కళ్యాణవేదికగా జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి, రజిత దంపతుల కూతురు రుత్విక రెడ్డి, అభిజిత్ రెడ్డిల వివాహ మహెూత్సవానికి హాజరయ్యారు. వధూవరులకు పుష్పగుచ్ఛాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపి వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరైన పలువురు మంత్రి సురేఖతో సెల్ఫీలు దిగి తమ అభిమానాన్ని చాటారు.

# ఎంపీ ప్రియాంకను అభినందించిన మంత్రి పొన్నం



న్యూ ఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ లో ఎఐసిసి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి అభినందించారు. వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. తెలంగాణ లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆరా తీసిన ప్రియాంక గాంధీ.

# క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

- వికలాంగుల క్రీడోత్సవాలు ప్రారంభించిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బుధవారం గచ్చిబౌలి స్టేడియంలో వికలాంగుల క్రీడోత్సావాలు మంత్రి సీతక్క చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ ,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తినేని , ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి , సెక్రటరి అనితా రామచంద్రన్,డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు. మంత్రి వర్యులు సీతక్క మాటా డుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవము ను వికలాంగులకు పండుగ రోజులా ఘనంగా జరుపుకుందాం అన్నారు. ఏదో ఒక రకమైన వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మ స్థైర్యం తో, బలమైన సంకల్పం తో వికలాంగులు క్రీడల్లో ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించడం నిజంగా చారిత్రిక అంశం అన్నారు. వరంగల్ బిడ్డ జీవన్ జీ దీప్తి పారా ఒలింపిక్ క్రీడలలో బ్రాంజ్ మెడల్ సాధించి దేశం గర్వించేలా చెసింది అన్నారు ఆమెకి ముఖ్య మంత్రి వర్యులు గౌరవ రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో మాట్లాడి కోటి రూపాయలు నగదు,500 ల గజాల స్థలం ఇచ్చామని గ్రూపు 2 ఉద్యోగం కూడా త్వరలోనే ఇస్తామని చెప్పారు. వికలాంగులకు ప్రకటించిన 6000 ల పెన్షన్ కూడా వీలైనంత త్వరగా అందిస్తామని,వికలాంగుల సమస్యలు పరిష్కరించాడినికి ముఖ్య మంత్రి వర్యులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలోనే బ్యాక్ లాగ్ ఉద్యోగాల ను కూడా నింపుతామని తెలియ జేశారు

పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా వికలాంగులు సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియ జేశారు. శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ మాట్లాడుతూ రాబోయే స్పోర్ట్స్ పాలసీలో వికలాంగులకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తామని , శాట్స్ ఎల్లప్పుడూ వికలాంగ క్రీడాకారులను ప్రో త్సాహించడానికి సిద్ధంగా ఉంది అని తెలియజేశారు. వికలాంగుల కో-ఆపరెటివ్ కార్పొరేషన్ ముత్తినేని వీరయ్య చైర్మన్ మాట్లాడుతూ వికలాంగ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అధునాతనమైన పరికరాల కోసం 3 లక్షలు రూపాయలు కేటాయించేలా అన్ని రకాల సహాయ ఉపకరణాలు లో 5 % రిజర్వేషన్ నీ కల్పించడానికి మేనేజ్ మెంట్ కమిటీ లో తీర్మానం చేశామని అన్నారు జీవన్ జీ దీప్తి కీ కోటి రూపాయలు నగదు తో పాటు 500 ల గజాల ఇంటి స్థలం, గ్రూప్ 2 ఉద్యోగం కేటాయించి నందుకు పారా స్పోర్ట్స్ గౌరవాధ్యక్షుడు గా,కార్పొరేషన్ చైర్మన్ గా సమస్త వికలాంగుల తరుపున గౌరవ ముఖ్య మంత్రి వర్యులు



రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు సీతక్క, శాట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డీ కి ధన్యవాదాలు తెలిపారు.
ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి గారు మాట్లాడుతూ వికలాంగులు కి ప్రభుత్వం ఎల్లపుడూ అండగా ఉంటుంది అన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ
## ప్రొఫెసర్ జీయన్ శ్రీనివాస్‌కి అభినందనలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ జీయన్ శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా జేయస్టీయు హెచ్ జేఏసీ నేతలు తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జేయస్టీయు హెచ్ జేఏసీ నేతలు బల్గర్ సందీప్, అంబటి తేజ, దాస్యం విక్రాంత్, తిరుపతి తేజ మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందుబాటులోకి తేవాలని మరియు సామాజిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు ప్రవేశ పెట్టాలని కోరారు. యూనివర్సిటీలో విద్యార్థుల మరియు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారానికి కృషి చేసి మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని కోరారు. విద్యార్థులకు అధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన గుణాత్మకమైన విద్యను మరియు సామాజిక రుగ్మతలను రూపు మాపేందుకు విద్యార్థులు నూతన పరిశోధనలను చేపట్టేందుకు తమవంతు కృషి చేయాలని కోరారు.

# మాగనూర్ ఫుడ్ పాయిజన్‌పై హైకోర్టు సీరియస్..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతే కానీ స్పందించరా? అంటూ హైకోర్టు సీజే ధర్మాసనం ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడింది. నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా? అంటూ హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా సీరియస్ అంశమని సీజే ధర్మాసనం అభిప్రాయపడింది. కాగా, ఫుడ్ పాయిజన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో ఇవాళ బుధవారం విచారణ జరిగింది.
ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతే కానీ స్పందించరా? అంటూ హైకోర్టు సీజే ధర్మాసనం ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు సీజే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకని సీజే ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? అంటూ ఆగ్రహించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో అధికారులు హాజరవుతారని చురకలు అంటించారు. అధికారులకు కూడా పిల్లలు ఉన్నారు కదా అని ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఉన్నత న్యాయస్థానం చెప్పింది.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ ఈటల



న్యూ ఢిల్లీ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని ప్రధానంగా అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కేంద్ర అ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్ర రైల్వే మంత్రికి పలు వినతి పత్రాలను అందజేశారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పలు ఆర్ యు బి, ఆర్ ఓ బి పనుల కోసం విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రైల్వే పనులను పూర్తి చేయాలని కోరారు. మేడ్చల్ రైల్వే స్టేషన్లో పలు రైళ్ళను నిలుపుదల చేయాలని కూడా కోరారు. కరోనా సమయంలో విలేకరులకు నిలిపివేసిన పాసులు పునరుద్ధరించాలని కోరారు.

సూర్య
విజయవాడ
గురువారం
28 నవంబర్ 2024



సంపాదకీయం
suryaeditpage@gmail.com

భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. కుక్కలకి కుక్క పిల్లలే పుడతా యి. పిల్లలకు పిల్లి కూనలే పుడతాయి. అలా పెంపుడు కుక్కల జాతి ప్రపంచం లోనే పురాతనమైన జాతిగా, క్రీ.పూ 329 నాటిదని, జాతి సంవత్సరాల నాటి దని, పెంపుడు పిల్లుల జాతి, 9,500 సంవత్సరాల నాటిదని రుజువు పరచడం సామాన్య మైన విషయమేమీ కాదు...ప్రసుతం భూమి వయసు 4.6 బిలియన్ల (4,600,000,000) సంవత్సరాలు ఉ ంటుందని శాస్త్రవేత్తల అంచనా. భూమి మీద జీవావిర్భావం 350 కోట్ల ఏళ్ల క్రితం జరిగిందని ప్రస్తుతం శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అత్యంత పురాతనమైన శిలాజాలు 60 కోట్ల ఏళ్ళ నాటివని, కాని అత్యంత పురాతనమైన శిలాజాల వయసు కన్నా భూమి వయసు ఏడు రెట్లు పైగా ఉ ంటుంద ని పరిశోధనలు తేల్చి చెపుతున్నాయి. కోట్ల సంవత్సరాల క్రితం జీవించిన బృహత్తర జీవాలకి చెందిన శిలాజాలు కూడా ఉన్నాయి. అవి సరీసృపాలు (నేల మీద పాకే జంతువులు). మనకు తెలిసిన మొసళ్ళు, బల్లులు మొదలైనవి ఈ కోవకి చెందినవే. కాని అంతకన్నా పెద్దవి,

## జంతు సంరక్షణ సామాజిక బాధ్యత

అంతకన్నా పెద్దవైన అతి ప్రాచీన యుగాలలో జీవించిన బృహత్తర సరీసృపాలే నేడు మనం అంతగా చెప్పుకునే డైనోసార స్ లు. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి. చాలా జాతులు ఇప్పుడు లేవు. ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు చూస్తుండగానే భూమికి దూరం అవుతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంత రించి పోకుండా, వాటిని పరి రక్షించడమే 'ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం' ముఖ్యోద్దేశం. జంతు సంక్షేమం కోసం విశేషంగా కృషి చేసిన సాధు టి.ఎల్.వాస్వాని జయంతిని పురస్కరించుకొని వివిధ జంతు సంక్షేమ సంస్థలు ప్రతి సంవత్సరం నవంబర్ 25న జంతు సంక్షేమ దినం జరుపు కుంటాయి. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరు లను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు కూడా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు సంక్షేమ దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతు లను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ప్రధానం.

అటవీ ప్రాంతాలను అన్యాక్రాంతం చేస్తుండడంతో స్వేచ్ఛగా తిరుగాడే జంతు జాలానికి రక్షణ కరువైంది. శతాబ్దాల నుంచి మనుషుల దాడులు, వేటల నుంచి తప్పించుకుంటూ అడవులలో స్థావరాలు ఏర్పాటు చేసుకొని జీవించిన జంతు జాలానికి నేడు తమ ఉనికిని కాపాడు కోవడమే కష్టమవుతున్నది. మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయో గించుకుం టూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వాటిని హింసించడం సర్వ సాధారణం అయిపోయింది. వాస్తవంగా ఇందుకు సంబంధించి, పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ పూర్వ కంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షా ర్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత ప్రభుత్వం 1972లో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని రూపొందించింది.

వన్యప్రాణుల అక్రమ విక్రయాలు, వీధి జంతువులపట్ల నిర్లక్ష్యం, కిరాతంగా, క్షేత్ర జంతువుల పట్ల అమానుష ప్రవర్తన వంటివన్నీ భారత చట్టాల ప్రకారం శిక్షార్హం. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువుననా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్మృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాధమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరు-స్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతు సంక్షేమ దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతోపాటుగా జంతు పరిరక్షక శిబిరాలను నిర్వహించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ సరియైన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం, అనివార్యం...

# సంక్షోభంలో విశ్వవిద్యాలయాలు



- అధ్యాపకుల కొరతతో మూసివేతకు గురైన కీలక విభాగాలు
- నిధుల కొరతతో పడకేస్తున్న పరిశోధనలు
- న్యాక్, నేషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ అంటే తెలియని వర్శిటీలు
- ఉన్నత విద్యకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు లేనే లేవు
- చదువంటే ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ కోర్సులు అన్న భ్రమ

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

ఆఫ్రికాలోని ఒక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శిలాఫలకంపై దేశం నాశనమై పోవడానికి అణుబాంబులు అక్కర్లేదు, అణ్వస్త్ర ఆయుధా లు అంతకంటే అక్కర్లేదు ఆ దేశ నీచమైన నిర్వీర్యమైన విద్య వ్యవస్థ అన్ని వ్యవస్థలను ఛిద్రం చేస్తుంది. నాడు సరస్వతీ నిలయా లుగా భాసిల్లుతున్న హైదరాబాద్, వరంగల్, అనంతపురం, తిరుపతి, విశాఖ, కర్నూలు జిల్లాలలో నేడు విశ్వవిద్యాలయాలల్లో శ్మశాన ప్రశాంతత నెలకొంది. న్యాక్, నేషనల్ ర్యాంకింగ్ ఫ్రెమ్ వర్క్ అంటే తెలియని విశ్వవిద్యాలయాలు. గత మూడు సంవత్సరాలుగా న్యాక్, ఎన్బీఏ, చివరికి దూరవిద్యలో డిస్టెన్స్ ఎజుకేషన్ కౌన్సిల్ అక్రిడేషన్ లేకుండా కాలం గడుపుతున్నారు. ఇక ఉన్నత విద్య కు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు లేవు, విశ్వవిద్యాలయాలకు బ్లాక్ గ్రాంట్లు నామమాత్రంగా ఉన్నాయి. తల్లికి వందనం, విద్యార్థులకు వసతి దీవెన, ఫీజు రీఇంబర్స్మెంట్ లేక విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. గత ఐదు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క రీసర్చ్ ప్రాజెక్టు లేదంటే మన విశ్వవిద్యాలయాల ఘనత వేరే చెప్పనక్కర్లేదు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన నూతన విద్యా విధానం అరవై ఐదు పేజీల డాక్యుమెంట్లో ప్రముఖంగా ప్రస్తావించింది వ్యాపారీకరణ , కాషాయీకరణ, కేంద్రీకరణ. ప్రభు త్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలు తో నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సమాన విద్యావకాశాలు లేక, శాస్త్రీయత లేక విద్య పూర్తిగా నిరుపయోగంగా మారనున్నది. మెరుగైన జీతాలు లేక ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీతాలే లేక ప్రైవేటు ఉపాధ్యాయులు కాలం వెలిబుచ్చుతున్నారు. ఈ సంక్షోభం ఇక్కడితో ఆగదు, అజ్ఞాన సమాజంలో వికృత రూపాలుతో సామాజిక సంక్షోభం రాబోతున్నది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, విద్యా రంగంలో నిష్ణాతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. చదువంటే కేవలం ఇంజనీరింగ్ చదువు, అందులో కేవలం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ కోర్సులు అన్న భ్రమలో సమాజం ఉన్నది. దశాబ్ద కాలంగా ప్రైవేటు విశ్వవిద్యాలయాల దోపిడీని అడ్డుకట్ట వేయకుండా ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు మంచి జీతాలు ఇచ్చి పర్యవేక్షణ ఏర్పా టు చేసి విలువలు తో కూడిన విద్య ప్రమాణాలు ను తీసుకొని రావాలి. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు లేవు అధ్యాపకులకు బోధన సామర్థ్యాలు అంతకంటే లేవు. యాభై సంవత్సరాలు ముందు వెలసిన విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ స్టాఫ్ కాలేజీ లు మూతపడి దశాబ్దం అవుతుంది. రిఫ్రెషర్ కోర్సులు, ఓరియెంటేషన్, స్టాఫ్ డెవలప్మెంట్ కోర్సులు అన్నీ అనీత విద్య లాగా టీవీలు, కంప్యూటర్లలో బోధిస్తున్నారు. ఉన్న విశ్వవిద్యాలయాలు పటిష్టం చేయకుండా కొత్తగా క్లస్టర్ యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ, కేంద్ర విశ్వవిద్యాలయాలకు శంకుస్థాపన చేశారు. విద్యాలయాలంటే బిల్డింగులు స్థలాలు కాదు, అధ్యాపకులు లేకుండా విశ్వవిద్యాలయాలు ఎలా నడుపుతారో బోధ పట్టం లేదు. పరీక్షలు సకాలంలో జరపరు, ఫలితాలు వెల్లడించరు, పిహెచ్డి వైవా జరపరు. పరిస్థితి ఇలా ఉంటే మరో రెండు సంవత్సరాలలో విశ్వవిద్యాలయాలను శాశ్వితంగా మూసివేయడం ఖాయమని పిస్తుంది. విశ్వవిద్యాలయాలు మొదలుపెట్టి ఐదు సంవత్సరాలైన నిధుల లేమితో ఎప్పుడూ స్మశాన ప్రశాంతత నెలకొంటున్నాయి. విద్యలో నాణ్యత ఉండాలని క్వాలిటీని పెంచడానికి కొత్తగా కన్సల్టెన్సీలు ద్వారా కో ఆర్డినేటర్ల ను నియమించి ఉన్న కొద్ది మంది అధ్యాపకులతో కమ్యూనిటీ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ ఏర్పాటు చేసి అర్థం పర్థం లేని పనులు చేయిస్తున్నారు. కొత్త కోర్సులు బోధించడానికి బోధకులు లేకపోవడంతో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు తరలిపోతున్నారు. అధ్యాపకులకు ఓరియెంటేషన్, రిఫ్రెషర్ కోర్సులు లేవు, బోధనా నైపుణ్యాలు మెరుగుపడాలంటే బోధకులకు కొత్త అంశాల పట్ల శిక్షణ ఉండాలి. ఉపాధ్యాయ శిక్షణా మార్గదర్శి, మెటీరియల్ దొరకడం లేదు. అధ్యాపకులకు పునశ్చరణ తరగతులు, ఓరియెంటేషన్ కోర్సులు లేక కళాశాలలో బోధన చప్పగా ఉంది. చాలా అనుబంధ కళాశాలల్లో మరియు ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో కోర్ ఇంజినీరింగ్ బ్రాంచీలు లేకుండా కేవలం బి టెక్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్సు, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, మిషన్ లార్నింగ్ కోర్సులు మాత్రమే ఉంటున్నాయి. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ బ్రాంచీలు సరండర్ చేసి కంప్యూటర్ కోర్సులు తెచ్చుకుంటున్నారు. ఇక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ఎన్ని సెక్షన్లు ఉన్నాయి, వాటికి అప్రూవల్ ఉందో తెలియని పరిస్థితి. యూజీసీ, ఏఐసిటిఇ లో పనిచేసిన ప్రబుద్ధులు పదవీ విరమణ తరువాత ఈ విశ్వవిద్యాలయాలకు ప్రో వైస్ ఛాన్సెలర్, ఛాన్సెలర్ గా చలామణి అవుతుంటారు, అలాగే ఇక్కడ పని చేసిన వారు ఫీజు రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు అడ్మిషన్ జూన్ నెలలో పూర్తి చేసి అకడమిక్ క్యాలెండర్ జూన్ లో మొదలు పెడితే ప్రభుత్వ కళాశాలలో, ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులలో అడ్మిషన్ డిసెంబర్ నెల వరకు జరుగుతూ ఉంటుంది. ఈ జాప్యానికి కారణం ఎవరికీ అర్థం కాదు. విద్య యొక్క అంతిమ లక్ష్యం ఉపాధి అన్న చందంగా విద్యాలయాలు మారుతున్నాయి. ప్రైవేటు కళాశాలలో అధ్యాపకులు లేకపోయినా, అధ్యాపకులు నకిలీ పీహెచ్డి ఉన్న, ఒక కళాశాలలో పనిచేసే అధ్యాపకులు నాలుగు వందల కిలోమీటర్ల దూరంలో మరియొక కళాశాలలో దర్శనమిస్తున్న నియంత్రణ లేని అధికారులు. తొంభై శాతం అధ్యాపకులు వారు బోధిస్తున్న సబ్జెక్ట్ చదవని వారు. దశ దిశ లేకుండా, ముందుచూపు, ఆలోచనకు తావివ్వకుండా అస్తవ్యస్తంగా విద్యారంగం మారిపోతున్నది. నిలువరించాల్సిన ప్రభుత్వానికి పట్టింపు లేకపోగా, నియంత్రణకై ఒత్తిడి పెంచాల్సిన పౌర సంస్థలు, విద్యార్థి సంఘాలు చతికిలబడుతున్నాయి.

# ఉధృతం అవుతున్న రష్యా, ఉక్రెన్ యుద్ధం

- ఖండాంతర దాడితో ఉక్రెన్ ను బెంబే లేత్తించిన రష్యా
- ఉక్రెన్ కు అండగా నిలుస్తున్న అమెరికా
- పలు రకాల ఆయుధాల సరఫరాకు సంసిద్ధం
- తెలివిగా ఉత్తర కొరియా ను తెరపైకి తెచ్చిన రష్యా
- రష్యాకు అండగా ఉత్తర కొరియా సేనలు

కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.



రష్యా, ఉక్రెన్ యుద్ధం ఇప్పట్లో ముగి సేలా కనిపించడం లేదు. శాంతి చొరవకు ఒక్క భారత్ తప్పా ఏ దేశం ముందుకు రావడం లేదు. ఉక్రెన్ మాత్రం యుద్ధం ఆగిపోతుందనే ఆశతో ఉంది కాని రష్యా ఖండాంతర దాడితో ఉక్రెన్ ను బెంబే లేత్తించింది. దీనికి తోడు ఉత్తర కొరియా సేనలు కూడ రష్యాకు బాసటగా నిలిచాయి. ఉత్తర కొరియా సేనలు రష్యాకు రావడంతో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. అమెరికా, ఉక్రెన్ కు అండగా నిలబడటంతో రష్యా తెలివిగా ఉత్తర కొరియా ను తెరపైకి తెచ్చింది. ఉత్తర కొరియా కు అమెరికా అంటే గిట్టదు. అందుకే పుతిన్ ఈ కార్యా చరణకు పూనుకున్నాడు. దానికి తగ్గట్లుగానే ఉత్తర కొరియా ఉక్రెన్ పై దాడికి సహకరించింది. రష్యా ఎంత భయంకరమైన క్షిపణులు ప్రయోగిస్తే దానికి రెట్టింపుగా అమెరికా ఉక్రెన్ కు ఆయుధాలు సరఫరా చేసింది. వాటితోనే ఉక్రెన్ రష్యా పై దాడి చేస్తోంది. ఇలా దేశాలు అభివృద్ధి పై దృష్టి సారించకుండా, పౌరుల సంక్షేమం పట్టించుకోకుండా దేశ ప్రగతికి ఆటంకం కలిగిస్తున్నాయి.

ఉత్తర కొరియా ఎప్పుడైతే రష్యా కు మద్దతు ఇచ్చిందో చైనా కూడ రష్యాకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవచ్చు. ఉత్తర కొరియా, చైనాలు అమెరికా తో నేరుగా యుద్ధం చేసే సాహసం లేక పరోక్షంగా ఉక్రెన్ కు సహాయపడుతూ యుద్ధాన్ని మూడవ ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్ళారు. ఇది చాలా ప్రమాదకరం. చైనా, ఉత్తర కొరియా కు సరి పడని దేశాలు ఉక్రెన్ కు సహాయ పడవచ్చు.ఇది ఊహించని పరిణామం. ఇటీవలే ఉత్తర కొరియా సైన్యం మా ప్రాంతం లోని అతి పెద్దదైనా నిప్రో నగరంపై దాడి చేసింది. నిప్రో ఉక్రెన్ లో అతి పెద్ద ప్రాంతం. దానిపై ఉత్తర కొరియా,, రష్యా సేనలు మిలి తమై దాడి చేసి పరిస్థితులను అస్త వ్యస్తం చేశాయి. ఇది మాకు తీరని నష్టం అని జెలెన్ స్కి వ్యాఖ్యా నించాడు. రష్యా ఒక వైపు శాంతి కి మేము సిద్ధం అంటూనే ఇలా దాడి చేయడం, నిజానికి రష్యాకు యుద్ధం ఆపాలని, శాంతికి బాటలు వేయాలని తలంపు లేనే లేదు. రష్యా శాంతికి విఘాతం కలిగిస్తుందని, యుద్ధ విస్తరనే దానికి ముఖ్యమని ఉక్రెన్ అధ్యక్షుడు వాపోయారు. ఒక ప్రక్క భారత్ చేపట్టే చర్యలు ఓ కొలిక్కి రావడం లేదు. ప్రస్తుత అమెరికా నేత బైడెన్ రష్యా కు వ్యతిరేకంగానే ఉక్రెన్ కు ఆయుధాలు ఇస్తున్నారు. ఇదే యుద్ధ నివారణకు ఆటంకి గా తయారైంది. ఈ నిర్ణయం తోనే రష్యా భయంకరమైన

క్షిపణి ప్రయోగించింది. రష్యా నిర్ణయం జెలెన్ స్కి కి ఆగ్రహం తెప్పించి నట్లయింది.అంతటితో రష్యా ఆగక కివ్ లోని అమెరికా కార్యాలయం పై దాడికి ఉపక్రమిస్తుందని పక్కా సమాచారం తోనే తమ కార్యాలయాన్ని అఘామేఘాలపై ఖాళీ చేసింది. ఇది ఇతర దేశాల కార్యాలయాల పై కూడ దాడి చేయవచ్చనే నెపంతోనే మిగతా దేశాలు కూడ తమ కా ర్యాలయాలను ఖాళీ చేశారు. సంబంధాలు మెరుగు పరచుకోవాలనే సంకల్పం తో ఏర్పాటైనా కార్యాలయాలు ఇలా యుద్ధ భయంతో మూసుకుపోవటం శోచనీయం. వివిధ శిఖరాగ్ర సమావేశం లోను, దేశాలు పర్యటిస్తున్న నాయకులు తమ ప్రసంగాలలో అభివృద్దే మా లక్ష్మమని చెప్పడం అంతా భూటకం అని తెలుస్తోంది. ఒక్క భారత్ కే చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపిస్తోంది. ఏది ఏమైనా యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భయానకమే. నాయకులు పరిపాలన పై సమయం కేటాయించక దాడికి సమయం ఇచ్చి ఏ ప్రాంతం పై దాడి చేస్తమా అనే ఆలోచన తో ఉంటారు తప్పా ప్రగతి పట్టదు. అందుకే శాంతిని కాంక్షించే ప్రతి దేశం ముందుకు రావాలి. అందు నిమిత్తమే 2025,జనవరి 20 వ తేదీ అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేను అధికారం లోకి వచ్చిన తరువాత యుద్దాన్ని ఆపి శాంతి బాట పట్టిస్తానని చెప్పడం గమనార్హం. ఆయన కృషి ద్వారా యుద్ధం తీవ్రం కాకుండ శాంతి ప్రక్రియకు మార్గం సుగమం అయితే అదే చాలు. ఇక యుద్ధం ఎంత మాత్రం ఉధృతం కాకుండ ట్రంప్ పైన గురుతరమైన బాధ్యత ఉంది. యుద్ధం ఆగిపోతే ప్రపంచ దేశాలు సైతం సంతోషిస్తాయి.

# సరికొత్త తరహా మోసానికి ఆహ్వానం

సమయాన్ని, సందర్భాన్ని బట్టి సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు తమ పంథా మార్చుకుని కొత్త కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. అమాయక ప్రజలకు ఫోన్ కాల్స్ చేసి, మెసేజ్ లు పంపి వారి నుంచి కోట్లాది డబ్బు క్యాష్ చేసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఊహకందని రీతిలో కొత్త తరహా దోపిడీకి తెర తీశారు. పెళ్లి పత్రిక పేరుతో మోసపూరిత సందేశాలు, అండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఏపీకే) ఫైళ్లు పంపించి డబ్బు కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. 'డిజిటల్ వెడ్డింగ్ ఇన్విటేషన్' పేరుతో పిలిచే ఈ మోసం ఇప్పుడిప్పుడే మొదలైందని, కొత్త ఫోన్ నంబర్ల నుంచి వచ్చే ఆహ్వాన పత్రికలు, వీడియోలు, లింకులు, ఫైళ్లను క్లిక్ చేయొద్దని, వాటిని డౌన్లోడ్ చేసుకోవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

సైబర్ నేరస్థులు గుర్తుతెలియని నంబర్లు, ఖాతాల నుంచి వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ తదితరాలకు ఆహ్వాన పత్రికలు, డాక్యుమెంట్లు, వీడియోలు, లింకులు, ఫైళ్లు పంపిస్తారు. వీటిని ఎవరు పంపారన్న ఆసక్తితో క్లిక్ చేస్తే మన ప్రమేయం లేకుండానే ఫోన్లోకి ఏపీకే ఫైల్ రూపంలో ఉండే యాప్ డౌన్లోడ్ అవుతుంది. గ్యాలరీ, యాప్లలోని డేటా సహా అన్ని రకాల అనుమతుల్ని ఈ మాల్వేర్ దానంతట అదే తీసుకుంటుంది. మనకు తెలిసినవారి ఆహ్వానపత్రిక, వీడియో అని భావించి డౌన్లోడ్ చేస్తే ప్రమాదకర సాఫ్ట్వేర్ తో కూడిన యాప్లు ఇన్స్టాల్ అయి ఫోన్ హ్యాక్ అవుతుంది. తద్వారా నేరగాళ్లు పూర్తిగా వారి అధీనంలోకి తీసుకుని బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు బదిలీ చేసుకుంటారు. ఫోన్, కంప్యూటర్లోని వ్యక్తిగత ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బెదిరింపులకు దిగడం లాంటి నేరాలకు పాల్పడే ప్రమాదముంటుంది. రాష్ట్రంలో ఈ తరహా మోసాలపై ఇప్పటివరకు ఫిర్యాదులు అందుకున్నా.. నేరగాళ్లు ఆహ్వాన పత్రికలు, వీడియోలు, ఫైళ్లు, లింకులు పంపుతూ మోసగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఫోన్ కు ఏదైనా ఫైల్ వచ్చినప్పుడు అది ఏ రకమో చివరి అక్షరాలు తెలియజేస్తాయి. ఉదాహరణకు వెడ్డింగ్ ఇన్విటేషన్ పేరుతో పీడీఎఫ్ ఫైల్ పంపిస్తే వెడ్డింగ్ ఇన్విటేషన్. పీడీఎఫ్' అని, ఏపీకే ఫైల్ అయితే 'వెడ్డింగ్ ఇన్విటేషన్. ఏపీకే' అని ఆంగ్ల అక్షరాల్లో ఉంటుంది. ఏపీకే అని ఉంటే డౌన్లోడ్ చేయవద్దు. తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చిన సందేశమైనా.. ఒకసారి పరిశీలించాకే దాన్ని తెరవాలి. ఏపీకే ఫైళ్లపై క్లిక్ చేసినప్పుడు ప్రమాదకర ఫైల్ అని తెరపై కనిపిస్తుంది. వాటిని డౌన్లోడ్ చేయవద్దు.వెడ్డింగ్ ఇన్విటేషన్ పేరుతో గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని పోలీసు అధికారులు, టెక్ నిపుణులు సూచిస్తున్నారు. కేవలం వెడ్డింగ్ ఇన్విటేషన్ లోనే కాకుండా మన స్నేహితుల నుండి కొన్నిసార్లు వచ్చే లింకులను సైతం క్లిక్ చేయవద్దని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ఒకవేళ అనుకోకుండా అలాంటి లింకులను క్లిక్ చేస్తే.. వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు.

– సిద్ధగొని సుదర్శన్
97017 03684

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి
గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రాజ్యాంగ ప్రతి పవిత్రం

## ఆ స్ఫూర్తితో సాగాలి దేశ గమనం

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం. 1949లో ఇదే రోజు రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా ప్రతీ యేడు రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నాము. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అతి పెద్ద లిఖిత రాజ్యాంగం రచించుకోవడమే కాకుండా ఆ స్ఫూర్తి తో దేశం ప్రజా పాలనతో ఏడు దశాబ్దాలుగా శక్తివంతంగా, పటిష్టమైన ముందడుగు వేయడం నాటి ప్రపంచ మేధావులెవరూ ఊహించలేనిది. ఇది రాజ్యాంగ నిర్మాతల గొప్పదనం. ఆ ప్రతి గొప్పతనం. రాజ్యాంగానికి కేంద్ర బిందువు వ్యక్తి. పౌరుడు. ప్రతీ పౌరుడూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆలంబనగా ఎదగాలని, ఆత్మగౌరవంతో జీవిస్తూ, తామే పాలకులుగా దేశ సమగ్రత, ఔన్నత్యం సాధించాలన్నది మార్గదర్శనం. ఈ స్ఫూర్తి, అందులోని నైతికత ప్రజలకు, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వాలకు పూర్తిగా అర్థం కావాలి. చైతన్యంతో ఆవాహన చేసుకుని, నిబద్ధత తో కృషి చేసినప్పుడే దేశం ప్రగతి సాధించగలదు. లేదంటే ఫలితం ఉండదు. అందుకనే బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్తారు ' రాజ్యాంగం ఎంత మంచిదైనా, చెడ్డ వారి చేతిలో ఉంటే చెడ్డది అవుతుంది, అది చెడ్డదైనా మంచివారి చేతిలో ఉంటే మంచి చేస్తుంది ' అని. రాజ్యాంగానికి అనుకూలమైన పాలనా వ్యవస్థ ఉ ండడమే కాకుండా, దాని పట్ల ప్రజలు అవగాహనతో సక్రమంగా ఉండేలా చూడడం కూడా ముఖ్యమేనన్నది ఆయన ఉద్దేశ్యం. రాజ్యాంగం ప్రజలందరి ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కాంక్షించింది. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ఆర్థిక అసమానతలు పెరుగుతూ వస్తున్నాయి. చాలా తక్కువ మంది చేతిలో సంపద కేంద్రీకృతమై, అధిక శాతం ప్రజలకు పేదరికం దిక్కవుతుంది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తి కి, తలసరి ఆదాయానికి పొంతన లేకుండా పోతుంది. ఈ విధానం సరిదిద్ది అందరూ ఆర్థికంగా ఎదిగేలా చూడడమే రాజ్యాంగ స్ఫూర్తి. ప్రభుత్వపు విధి. అలాగే ఒక్కో అధికరణ ఎందుకుంది, దాన్ని ఎందుకు సవరణ చెయ్యాలి, ఎంత త్వరగా అమలుచేయాలి అన్నది కూడా ముఖ్యమే. ఉదాహరణ కు స్థానిక సంస్థల్ని బలోపేతం చేయడానికి 73 వ సవరణ 1992 లో పార్లమెంటు చేసింది. పీసా చట్టం వచ్చింది... షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్వయంపాలన దిశగా అడుగులు వేస్తూ అక్కడి ఆదివాసీ లకు వనరులపై, వృద్ధి పై నిర్ణయాధికారం పెంచడానికి. అది 1996 లో పార్లమెంటులో, 1998లో ఆంధ్ర ప్రదేశ్ లో ఆమోదం పొందింది. అయితే అమలు చెయ్యడానికి నియమాల రూపకల్పన 2011 వరకూ జరగలేదు. అంటే ఒక మంచి చట్టం రూపొందడానికి, అది అమల్లోకి రావడానికి మధ్య19 ఏళ్లు పట్టాయన్న మాట. ఒక తరం గడిచిపోయినట్టే. ఇప్పటికీ ఆ చట్టం పటిష్టంగా అమలు అవుతుందా అంటే జవాబు చెప్పడానికి తెల్లమొహం వెయ్యాలి. అందుకనే రాజ్యాంగం పుస్తకం ఉండడం వేరు, అది పాటించే నిష్ట ఉండడం వేరు. అలా పాటింపబడాలంటే అందుకు ప్రజా చైతన్యం అవసరం. చైతన్యం పొందడం, దాన్ని ఇతరుల్లో పెంపొందించడం ప్రతీ పౌరుడి బాధ్యత.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

సూర్య
విజయవాడ
గురువారం
28 నవంబర్ 2024


# ఇస్కాన్‌ను నిషేధించండి

- బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్
- ఇప్పటికే చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని అరెస్టు చేసిన బంగ్లాదేశ్ పోలీసులు



ఢాకా: బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై ఇస్కాన్ కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభు ను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడి హిందువులు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. ఈనేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్ను నిషేధించాలంటూ బంగ్లాదేశ్ హైకోర్టు లో పిటిషన్ దాఖలైనట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇస్కాన్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారిస్తున్నట్లు ఢాకా ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దేశంలోని శాంతిభద్రతల పరిస్థితిని గురువారం ఉదయంలోగా నివేదించాలని అటార్నీ జనరల్ను హైకోర్టు ఆదేశించింది. కాగా, అక్కడి పరిస్థితులు క్షీణించకుండా చూడాలని కోర్టు ప్రభుత్వాన్ని కోరింది.బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం.. ఇస్కాన్కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈక్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు కృష్ణదాస్ అరెస్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందోళనకు దిగాయి. బంగ్లాదేశ్లో ఇప్పటికే హిందువులు, మైనార్టీలపై తీవ్రవాద గ్రూపులు దాడులకు పాల్పడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. బంగ్లాదేశ్లో శాంతియుతంగా నిరసన తెలువుతున్న మైనార్టీలపై దాడులు సరికావని.. హిందువులు, మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని అక్కడి అధికారులను కోరింది.

## అదానీ వ్యవహారం.. పార్లమెంట్‌లో కొనసాగుతోన్న

# వాయిదాల పర్వం

- అదానీని అరెస్టు చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్
- సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడి చట్టాలపై చర్చ



డిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదైన వ్యవహారంపై చర్చ జరపాలని కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో లోక్సభ అలా ప్రారంభమై.. మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభను కూడా ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ 11.30 గంటల వరకు వాయిదా వేశారు. తర్వాత ఉభయ సభలు ప్రారంభమైనప్పటికీ.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో రేపటికి వాయిదా పడ్డాయి.

సోషల్ మీడియాలో అసభ్య సందేశాలపై మాట్లాడిన కేంద్రమంత్రి సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడి కోసం ఉన్న చట్టాలను ఉద్దేశించి కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడారు. మన దేశ సంస్కృతికి, ఈ సామాజిక మాధ్యమ సంస్థలు చెందిన దేశాల సంస్కృతికి తేడా ఉంది. అందుకే ఈ సందేశాలకు సంబంధించిన అంశాన్ని స్టాండింగ్ కమిటీ పరిశీలించి, కఠిన చట్టాలు ఏర్పాటుకు సహకరించాలని కోరుతున్నా అని అన్నారు.

ఈ పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న ఆరోపణలపై ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారని, వేల కోట్ల రూపాయల కుంభకోణం వ్యవహారంలో అదానీని జైలులో పెట్టాలన్నారు. మోదీ ప్రభుత్వం ఆయన్ను రక్షిస్తోందని విమర్శలు గుప్పించారు. దీనిపై భాజపా కౌంటర్ ఇచ్చింది. జార్జి సోరోస్ స్క్రిప్ట్ ఇక్కడ అమలుచేస్తున్నారని విమర్శలు తోసిపుచ్చింది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్, రాక్ఫెల్లర్స్ బ్రదర్స్ వంటి దిగ్గజాలతో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ పరిశోధనాత్మక కథనాలు వెలువరిస్తుంటుంది. గతంలో అదానీ గ్రూప్పై ఓ సంచలన కథనం వెలువరించింది.

# సీఎంపై బీజేపీ నిర్ణయమే ఫైనల్..


- బాల్ ఠాక్రే ఆశయాలను ముందుకు తీసుకెళ్తా..
- ప్రధాని మోడీ ఏ నిర్ణయం తీసుకున్నా సంపూర్ణ మద్దతు..
- మహారాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్నాథ్ షిండే



ముంబై : మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. అయితే, తదుపరి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు అనేదానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉంటే, తాజాగా మహారాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. మహాయుతి కూటమి ఎవరిని సీఎంగా ఎన్నుకన్నా శివసైనికులు వారికి మద్దతు ఇస్తారని షిండే స్పష్టం చేశారు. తనకు ఎలాంటి అసంతృప్తి లేదని చెప్పారు. నా వల్ల మహారాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటులో ఏదైనా సమస్య ఎదురైతే మీ మనసులో ఎలాంటి సందేహం రాకుడదని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ నిర్ణయం ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పాను మీరు మా కుటుంబానికి అధిపతి, మీ నిర్ణయాన్ని మేము కూడా అంగీకరిస్తాము. ప్రభుత్వ ఏర్పాటులో ఏ సమస్య లేదు అని షిండే చెప్పారు. నేను ఎల్లప్పుడు కార్యకర్తగానే పనిచేశాను, నేను ఎప్పుడూ సీఎం అవుతానని భావించలేదు. సీఎం అంటే కామన్ మ్యాన్. నేను దీనిని దృష్టిలో ఉంచుకుని పనిచేశాను. మనం ప్రజల కోసం పనిచేయాలి, ప్రజల బాధల్ని చూశాను. అని షిండే అన్నారు. మహాయుతి కూటమి గెలుపుకోసం కార్యకర్తల పనిచేశానని అన్నారు. అతిపెద్ద విజయాన్ని కట్టబెట్టిన మహారాష్ట్ర ప్రజలకు ఆయన థాంక్స్ చెప్పారు. ప్రజలు మహావికాస్ అఘాడీని తిరస్కరించారని వెల్లడించారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూశానని, సీఎం అవుతానని ఎప్పుడూ అనుకోలేదని, బాల్ ఠాక్రే ఆశయాలను ముందుకు తీసుకెళ్లా అని షిండే చెప్పారు. మేము నిరాశ చెందలేదని, మేము నిరాశ చెందే వాళ్లం కామని, పోరాడే వాళ్లమని చెప్పారు. కలిసికట్టుగా మహాయుతి ఎన్నికల్లో పోరాడినట్లు చెప్పారు. తనకు ప్రధాని నరేంద్రమోడీ సంపూర్ణ మద్దతు ఉందన్నారు. గత 2-4 రోజులుగా మీరు ఎవరో దుమారం రేపుతున్నారనే పుకార్లు చూసి ఉంటారు. మేము విసుగు చెందే వ్యక్తులం కాదు. నేను ప్రధానితో మాట్లాడాను. మా వైపు నుంచి ప్రభుత్వ ఏర్పాటుకు ఎలాంటి అభ్యంతరం లేదు. మీ నిర్ణయమే ఫైనల్. బీజేపీ నిర్ణయం ఫైనల్. పీఎం మోడీ, అమిత్ షా తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటాం. షిండే అన్నారు.

# సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కేంద్రం సంచలన ప్రకటన..

- తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం
- పోస్టులు పెట్టిన వారిని వదిలి పెట్టబోమని మంత్రి హెచ్చరికలు
- ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారని వ్యాఖ్య
- కంటెంట్ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉంది
- ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ జవాబు



న్యూఢిల్లీ: ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది.

సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు.

ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్లలో అసభ్యకరమైన కంటెంట్ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

## ఈ ఏడాదిలో దాదాపు వెయ్యి బూటకపు కాల్స్

### పార్లమెంటులో కేంద్రమంత్రి మురళీధరన్ మెహెూల్ ప్రకటన

న్యూఢిల్లీ: ఇటీవల పలు భారత విమానయాన సంస్థలకు వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అయితే, ఈ అంశంపై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ మాట్లాడుతూ 2024లో ఇప్పటివరకు భారత విమానయాన సంస్థలకు 994 బూటకపు బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలిపారు. 2022 నుంచి 2024 నవంబర్ 13 వరకు మొత్తం 1,143 బెదిరింపులు వచ్చాయని వెల్లడించారు. కాగా.. క్రమంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, థ్రెట్ కాల్స్ చేస్తున్న వారి లొకేషన్ గురించి సరైన సమాచారం తెలియకపోవడంతో దర్యాప్తు ఆలస్యమవుతోందన్నారు. ఇలాంటి చర్యలను కట్టడి చేయడానికి పౌర విమానయాన భద్రత మండలి, ఏవియేషన్ సెక్యూరిటీ రెగ్యులేటర్ కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులపై దర్యాప్తు చేయడం కోసం బాంబు థ్రెట్ అసెస్మెంట్ కమిటీ ని ఏర్పాటు చేశామన్నారు.ఇటీవల భారత్కు చెందిన విస్తారా, ఎయిరిండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్జెట్, స్టార్ఎయిర్, అలయన్స్ ఎయిర్ సహా వివిధ భారతీయ విమానయాన సంస్థలకు వరుసగా బూటకపు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులతో ప్రయాణికులు, ఎయిర్లైన్స్ సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో పలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ కు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. బూటకపు బెదిరింపులకు పాల్పడిన పలువురిని పోలీసులు అరెస్టు చేశారు

# ఎమ్మెల్యే పదవికి కైలాష్ గహ్లోత్ రాజీనామా

- ఇటీవలే బీజేపీలో చేరిన ఆప్ నేత
- జనవరిలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు



ఢిల్లీ మాజీ మంత్రి కైలాష్ గహ్లోత్ ఢిల్లీ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. స్పీకర్ రామ్ నివాస్ గోయెల్కు రాజీనామా లేఖను పంపించారు. ఇటీవలే కైలాష్ గహ్లోత్ ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అతిషి కేబినెట్లో కైలాష్ గహ్లోత్ మంత్రిగా ఉన్నారు. అనూహ్యంగా ఉన్నట్టుండి మంత్రి పదవికి రాజీనామా చేసి కాషాయ కండువా కప్పుకున్నారు. అయితే హఠాత్తుగా ఆప్ను వీడడంపై విమర్శలు రావడంతో.. తన నిర్ణయం రాత్రికి రాత తీసుకున్నది కాదని స్పష్టం చేశారు. పార్టీ ప్రధాన విలువలకు, నైతికతకు దూరమైందని ఆరోపించారు. నవంబర్ 17న మంత్రి పదవికి రాజీనామా చేశానని.. అదే రోజు ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు రాజీనామా లేఖలో పేర్కొన్నారు. పార్టీ ప్రధాన విలువలు, నైతికతకు దూరమైందని గుర్తుచేశారు. బుధవారం తన శాసనసభా సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు రిజైన్ లెటర్లో కైలాస్ గహ్లోత్ పేర్కొన్నారు.

ఢిల్లీలో జనవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ప్రధాన పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ జైలుకెళ్లారు. ఆరు నెలల జైలు అనంతరం బెయిల్పై ఇంటికి వచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి.. ఆ పీఠంపై అతిషిని కూర్చోబెట్టారు. ప్రజలు విశ్వసించే వరకు సీఎం సీటులో కూర్చోనని కేజ్రీవాల్ తెలిపారు. ఇదిలా ఉంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను కేజ్రీవాల ఇప్పటికే ప్రకటించారు. 11 మందితో కూడిన తొలి జాబితాను విడుదల చేశారు. ఛతర్పూర్, కిరారీ, విశ్వాస్ నగర్, రోహతాష్ నగర్, లక్ష్మీనగర్, బదర్పూర్, సీలంపూర్, సీమాపురి, ఘోండా, కరవాల్ నగర్, మటియాల నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. 2020లో ఆప్ 70 స్థానాలకు గాను 62 స్థానాలను గెలుచుకుంది.

# ఈవీఎంలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో నిరసనలు..

## అన్ని పార్టీలకు కాంగ్రెస్ ఆహ్వానం!

- మహారాష్ట్ర ఎన్నికల్లో అనూహ్య ఫలితాలకు ఈవిఎంలే కారణం
- ఎన్నికల్లో ఈవిఎం మెషీన్ల ట్యాంపరింగ్ జరిగిందంటున్న మహావికాస్ అఘాడీ కూటమి
- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కోర్టును ఆశ్రయించాలని యోచన



న్యూఢిల్లీ: ఇటీవల ముగిసిన మహారాష్ట్ర ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. బిజేపీ నేతృత్వంలో మహాయుతి కూటమికి ఎవరూ ఊహించని భారీ విజయం దక్కింది. మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ సీట్లో 235 సీట్లపై మహాయుతి కూటమి పార్టీల అభ్యర్థుల్లు విజయం సాధించారు. ప్రతిపక్షంలోని మహావికాస్ అఘాడీ కూటమికి అతి కష్టం మీద 49 సీట్లు వచ్చాయి. ఈ ఫలితాలు నమ్మశక్యంగా లేవని దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. దీంతో ఎన్నికల్లో ఈవిఎం మెషీన్ల ట్యాంపరింగ్ జరిగిందని.. అందువల్లే తాము ఓడిపోయామని ప్రతిపక్ష కూటమి పార్టీలు ఆరోపణలు చేస్తున్నాయి.

మహావికాస్ అఘాడీ కూటమిలో భాగమైన కాంగ్రెస్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్.. ఎన్నికల్లో ఈవిఎంల ట్యాంపరింగ్ జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తూ.. ఓటమి చెందిన తమ పార్టీ అభ్యర్థులతో కలిసి బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ తో నిరసనలు చేయాలని భావిస్తున్నారు. దీని కోసం రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి లో లీగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలిన అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నాయి. ఒకవైపు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కోర్టును ఆశ్రయించాలని యోచిస్తున్నాయి.

దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో భారత్ జోడో యాత్ర తరహాలో ఈవిఎంలకు వ్యతిరేకంగా పాదయాత్ర కూడా కాంగ్రెస్ చేపట్టబోతుందని సమాచారం. కాంగ్రెస్ తలపెట్టిన జాతీయ స్థాయి నిరసనల్లో అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసిరావాలని ఆహ్వానం పలికింది. పేపర్ బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలనే నినాదంతో ఈ నిరసనలు చేపతామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవలే ఒక కార్యక్రమంలో తెలిపారు.

హర్యాణా అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ తీరుపై కూడా అనుమానాలు వ్యక్తం చేసింది. హర్యాణా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఓట్ షేర్ లభించింది. దీంతో ఈవిఎం మెషీన్లు ముందుగానే హ్యాక్ చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ చేసేవన్నీ ఆధారాలు లేని ఆరోపణలని ఎన్నికల కమిషన్ కొట్టిపారేసింది.

మహారాష్ట్ర ఎన్నికల్లో శరద్ పవార్ ఎన్సీపీ పార్టీ మొత్తం 86 సీట్లలో పోటీ చేయగా.. కేవలం 10 స్థానాల్లో విజయం సాధించింది. ఈ ఫలితాల పట్ల శరద్ పవార్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఓడిపోయిన తమ పార్టీ అభ్యర్థులను వివిప్యాట్ స్లిప్పుల ధృవీకరణ చేయాని చెప్పారు. శరద్ పవార్ మనవడు రోహిత్ పవార్ కూడా ఓట్ల కౌంటింగ్ లో మోసం జరిగిందని ఆరోపించారు.

మరోవవు 101 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ చేతికి కేవలం 16 సీట్లు లభించాయి. ఉద్ధవ్ శివసేన పార్టీ 95 సీట్లపై పోటీ చేస్తే 20 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది.

అయితే మహావికాస్ అఘాడీ కూటమి చేస్తున్న ఆరోపణలపై బిజేపీ నాయకుడు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా ఖండించారు. ఈవిఎంల ట్యాంపరింగ్ జరగడం నిజమైతే.. ఝార్ఖండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు.ఏప్రిల్ 2024లో కూడా సుప్రీం కోర్టులో ఈవిఎం మెషీన్లలోని ఓట్లను వివిప్యాట్ స్లిప్పులతో వంద శాతం సరిచూసుకునే విధంగా ఆదేశాల ఇవ్వాలని కోరుతూ పిటీషన్ దాఖలైంది. కానీ సుప్రీంకోర్టు ఆ పిటీషన్ విచారణలో ఎన్నికల కమిషన్ తరవునే తీర్పు వెలువరించడం గమనార్హం.

# ఇజ్రాయెల్-హెజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

- అంగీకరించిన ప్రధాని బెంజమిన్ నెతన్యాహు
- శాంతి పునరుద్ధరణ జరుగుతుందని భారత్ ఆశాభావం



ఏడాదికి పైగా యుద్ధంతో నలిగిపోతున్న పశ్చిమాసియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దీనిపై భారత్ స్పందించింది. ఈ నిర్ణయంతో శాంతిస్థాపన దిశగా అడుగులు పడుతాయని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్ లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని మేం స్వాగతిస్తున్నాం. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, సంయమనం పాటించాలని, చర్చలు, దౌత్యపరమైన మార్గాల్లోనే సమస్యను పరిష్కరించుకోవాలని మేం ఎప్పుడూ కోరుతున్నాం. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో మళ్లీ శాంతి, స్థిరత్వం వస్తాయని మేం విశ్వాసంగా ఉన్నాం అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ వెల్లడించారు. అటు పలు ప్రపంచ దేశాలు, ఐరాస కూడా ఈ ఒప్పందాన్ని స్వాగతించాయి. కాల్పుల విరమణతో ఉద్రిక్తతలకు ముగింపు లభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశాయి. 60 రోజులపాటు కొనసాగే ఈ విరమణ ఒప్పందానికి మంగళవారం ఇజ్రాయెల్ భద్రతా వ్యవహారాల క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అమెరికా మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఈ ఒప్పందం ఎన్ని రోజులు ఉంటుందనేది లెబనాన్ పైనే ఆధారపడి ఉందన్నారు. మేం ఒప్పందాన్ని అమలు చేస్తాం. కానీ, ఉల్లంఘనలు జరిగితే మాత్రం బలంగా ప్రతిస్పందిస్తాం. విజయం సాధించేవరకు మేం ఐక్యంగా పోరాడుతాం అని నెతన్యాహు స్పష్టం చేశారు.

# శబరిమలలో అపచారం..

- ఏకంగా అయ్యప్ప 18 మెట్లపై ఫోటో షూట్..
- సామాజిక మాధ్యమాల్లో వివాదంగా మారిన విస్తృత ప్రచారం
- సన్నిధానం ప్రత్యేక అధికారిని ఏడీజీపీ ఎస్.శ్రీజిత్ నివేదిక కోరిన ప్రభుత్వం



శబరిమల: పవిత్ర పుణ్యక్షేత్రమైన 'సన్నిధానం' వద్ద మొదటి బ్యాచ్ పోలీసు అధికారులు అయ్యప్ప భక్తుల రద్దీ పూర్తయిన నేపథ్యంలో ఆదివారం ఘటన జరిగింది. అధికారులు అప్పుడే విధులు ముగించుకుని గ్రూప్ ఫొటో దిగి తిరుగు ప్రయాణమయ్యారు. పవిత్రమైన 18 మెట్లను శబరిమల ఆలయంలోని పతినెట్టంపాడి అంటారు. పోలీసులు అక్కడ నిలబడిన తర్వాత, ఇది భక్తులు, హిందూ సంస్థలలో విస్తృత ఆగ్రహాన్ని రేకెత్తించింది. శబరిమల వద్ద ఉన్న 18 మెట్లు ఆచారాలలో ముఖ్యమైన సంకేత, ఆధ్యాత్మిక అర్థాన్ని కలిగి ఉంటాయి. భక్తులు గొప్ప భక్తితో వాటిని చేరుకుంటారు. అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు మాత్రమే 18 మెట్లు ఎక్కే అర్హత ఉందని చెబుతుంటారు.

సంప్రదాయం ప్రకారం,పూజారులు కూడా గర్భాలయానికి ఎదురుగా ఈ మెట్లను దిగి దాని పవిత్రతను కాపాడుకుంటారు. ఈ అంశంపై పోలీసులపై విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ సన్నిధానం వద్ద పవిత్రమైన 18 మెట్లకు చేరుకోవడానికి ఇరుముడి తీసుకెళ్లడం అవసరం. ఇది లేకుండా ప్రవేశించడం ఆలయా నియమాల ప్రకారం నిషేధం. వివాదం చుట్టుముట్టడంతో, ఉన్నత పోలీసు అధికారి ఆదేశించిన నివేదికపై దృష్టి కేంద్రీకరించబడింది. ఇందులో పాల్గొన్న అధికారులపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారని చర్చ జరుగుతోంది.

# ఛార్జిషీటులో ఎక్కడా అదానీ పేరు లేదు..

### మాజీ ఏజీ ముకుల్ రోహత్గీ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: అదానీపై అమెరికా కేసు వ్యవహారంపై ప్రముఖ న్యాయవాది, భారత మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీ సంచలనాలు బయటపెట్టారు. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్లో ప్రధాన ఆరోపణల్లో ఎక్కడా గౌతమ్ అదానీ సాగర్ అదానీ పేర్లు ప్రస్తావించలేదన్నారు. అదానీ వ్యవహారంలో అమెరికా కోర్టులో వేసిన చార్జిషీట్లో లంచాల అంశంపై కూడా స్పష్టత లేదన్నారు. ఎవరికి ఎవరు లంచాలు ఇచ్చారనే విషయంపై ఒక్క పేరు కూడా ప్రస్తావించలేదన్నారు. భారత అధికారులకు లంచాలు ఇచ్చారని ప్రస్తావించారు కానీ.. వారి పేర్లు, హోదాపై ఎక్కడా చెప్పలేదు. నేనేం అదానీ గ్రూప్ తరఫున ప్రతినిధిగా మాట్లాడడం లేదు. నేనొక లాయర్ని. అమెరికా కోర్టు నేరారోపణను నేను పరిశీలించా. అందులో ఐదు అభియోగాల్లో.. ఒకటి, ఐదో అంశాలు కీలకంగా ఉన్నాయి. వాటిల్లోనూ అదానీగానీ, ఆయన బంధువు సాగర్పై గానీ అభియోగాలు లేవు. మొదటి అభియోగంలో.. అదానీల తప్ప కొందరి పేర్లు మాత్రమే ఉన్నాయి. అందులో కొందరు అధికారులు, ఒక విదేశీ వ్యక్తి పేరుంది. అలాగే.. కీలక ఆరోపణల్లోనూ అదానీ పేరు లేదు అని రోహత్గీ చెప్పారు. సెక్యూరిటీలు, బాండ్లకు సంబంధించిన గణనల్లో అదానీలు సహా ఇతరుల పేర్లు ఉన్నాయని రోహత్గీ చెప్పారు. ఆరోపణలు చేసే సమయంలో అధికారులు ఏ శాఖకు చెందిన వారు, వారి పేర్లు ఏంటన్నది కచ్చితంగా ఛార్జిషీట్లో ఉండాలన్నారు. అదానీపై మీడియాలో వస్తున్న ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. పేర్లు లేకుండా ఛార్జిషీట్లో ఆరోపణలు మాత్రమే చేయడం షాకింగ్ ఉందన్నారు. అదానీ దీనిపై న్యాయపోరాటం చేస్తారని భావిస్తున్నా అని అన్నారు. అలానే వారికి నచ్చినట్లుగానే స్టాక్ ఎక్స్ఛేంజీలపై స్పందిస్తారని అనుకుంటున్నట్లు తెలిపారు.

# మూడు హిందూ దేవాలయాలపై దాడి..

- బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా నిరసన
- చిట్టగాంగ్‌లో హింసాత్మక ఘర్షణలు



ఢాకా: బంగ్లాదేశ్లో హిందూ మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా నిరసనల మధ్య చిట్టగాంగ్లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. ఇందులో హిందూ దేవాలయాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఇందులో భాగంగా మంగళవారం చిట్టగాంగ్లో దుండగులు లోక్నాథ్ ఆలయం, ఫిరంగి బజార్లోని మానస మాత ఆలయం, హజారీ లేన్లోని కాళీ మాత ఆలయాన్ని ధ్వంసం చేశారు. బంగ్లాదేశ్లో హిందూ నాయకుడు, ఇస్కాన్ సభ్యుడు చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ఆయన బెయిల్ను కోర్టు రద్దు చేసింది. మరోవైపు దేశంలో మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వ పాలనలో ఇస్లామిక్ ఛాందసవాదుల నియంత్రణ లేకుండా పోయిందని, దేశంలోని హిందువులను తుడిచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని దేవాలయాలపై దాడులు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఆగస్టు 5న షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత దేశంలో హిందువులపై ఓ రకమైన మారణహోమం జరుగుతోంది.

ఇస్లామిక్ ఛాందసవాదుల వ్యవస్థీకృత దాడులకు ప్రతిస్పందనగా హిందువులు పెద్ద సంఖ్యలో శాంతియుతంగా నిరసనలు చేయడం మొదలు పెట్టడంతో.. ఇలాంటి చర్యలు ప్రారంభమయ్యాయి. హిందవుల నిరసనలు ప్రధానంగా వారి సామాజిక, మతపరమైన సంస్థ ఇస్కాన్ ద్వారా నిర్వహించబడ్డాయి. దీనికి ప్రపంచ వ్యాప్తంగా అనుచరులు ఉన్న సంగతి తెలిసిందే. నిరసనల దృష్ట్యా, ప్రముఖ హిందూ నాయకుడు అలాగే ఇస్కాన్ సెయింట్ చిన్మోయ్ కృష్ణ దాస్ను సోమవారం ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. ఇక చిన్మయానంద్ దాస్ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బంగ్లాదేశ్లోని ఠాకూర్గావ్లో శాంతియుతంగా నిరసన తెలువుతున్న హిందూ మైనారిటీలపై బంగ్లాదేశ్ సైన్యం దాడి చేసింది.

# మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● విధిగా మిషన్ భగీరథ నీళ్లను వినియోగించేలా డ్రైవ్ నిర్వహించాలి ● మిషన్ భగీరథ నీళ్ల నాణ్యత ను ప్రజలకు వివరించేలా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సదస్సులు నిర్వహించాలి ● మిషన్ భగీరథ బోర్డు సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటిపై ప్రజలకు విశ్వాసం, అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. వేల కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ వ్యవస్థను ఏర్పాటు చేసినా... ప్రజలు ఇంకా ఆర్వో ప్లాంట్లు, బోరు నీళ్ల పై ఆధారపడటం పట్ల ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క కార్యాలయంలో బుధవారం నాడు మిషన్ భగీరథ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవువున్న శుద్ధమైన తాగు నీటిపై ప్రతి గ్రామ పంచాయితీలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆర్వో నీరు, బోరు నీటి ద్వారా దీర్ఘకాలంలో ఏ విధమైన సమస్యలు తలెత్తుతాయో ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు విధిగా మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటిని వినియోగించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. మిషన్ భగీరథ నీటి నాణ్యత ను ప్రజలకు వివరించేలా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సదస్సులు నిర్వహించాలన్నారు. రాబోవు వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు తలెత్తకుం డా ఫిబ్రవరి, మార్చి మాసాల్లో క్రాష్ ప్రోగ్రాం నిర్వహించి డిపార్ట్ మెంట్ అధికారులను, పంచాయతీలను సన్నద్ధం చేయాలని సీతక్క ఆదేశించారు. మిషన్ భగీరథ బోర్డు సమావేశంలో మంత్రి సీతక్క తో పాటు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈ ఎన్ సి కృపాకర్ రెడ్డి, బోర్డు ఇతర డైరెక్టర్లు హాజరయ్యారు.

# కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు

● ట్రాన్స్‌పోర్ట్, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు ● తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు ● రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ● రాష్ట్ర ఆహారం పౌరసరఫరాల, శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి ● గుంటూరు బాపట్ల జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, గుండె మెడ, దుగ్గిరాల మండలం గోడవర్రు, తెనాలి నియోజకవర్గం వల్లభాపురం మున్నంగి, వేమూరు నియోజకవర్గం కొల్లూరు, ఈపూరు, కాప్రా, జంపని గ్రామాల్లో రోడ్డు వెంబడి ధాన్యం ఆరబోసిన రైతులతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం మాట్లాడారు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వల్లభాపురం నందు రైతులు కరకట్ట వద్దకు మాత్రమే ఆర్టీసీ బస్సు వస్తుందని దీంతో ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. .స్పందించిన మంత్రి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి వల్లభాపురం పేరంటాలమ్మ గుడి వరకు ఆర్టీసీ బస్సు నడపాలని ఆదేశించారు.జంపని గ్రామం వద్ద ప్రకృతి వ్యవసాయ రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన మంత్రి ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు త్వరలోనే వ్యవసాయ సదస్సును నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం తెనాలి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం లో మాట్లాడారు. ప్రతి జిల్లా నుంచి వచ్చిన సమాచారం మేరకు రైతుకు భరోసా నింపేందుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో ఇదే మిల్లు కి అమ్మాలని రైతులకు నిబంధన ఉండేది..... ఆ నిబంధనన్ని తొలగిస్తూ రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే సౌకర్యం కల్పించడం జరిగింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1100 కోట్లు ధాన్యం కొనుగోలు చేశాం గత సంవత్సరం గత ప్రభుత్వం చేసిన కొనుగోలుతో పోల్చుకుంటే 100% కొనుగోలు పెరిగింది రైతు నుంచి ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే 24 గంటల నుంచి 30 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమవుతుందికల్లాల వద్ద రైతు నుంచి ధాన్యం కొనుగోలు కి లారీ,గోతాలు హమాలీలు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం ఇవ్వడం జరిగినది .గతంలో జిపి ఎస్ విధానం ఉండేది ఎక్కడైతే జిపిఎస్ విధానం ఉందో ఆ నిబంధనను కూడా తొలగించమని ఈ ఐదు జిల్లాల్లో వాతావరణ ఇబ్బందులు కారణంగా జిపిఎస్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని రైతు లకు మేలు చేయాలని ఉద్దేశంతో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ అద్భుతంగా జరుగు తుంది ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతు ఖాతాలో నగదు జమ కావడంతో రైతులు చాలా ఆనందంగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలు పై రైతులకు మేలు జరిగేందుకు అనేక సంస్కరణలు చేశారు. రైతులు తమ మొబైల్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజ న్స్(%ూ×%) ఉపయోగించి వాట్సప్ ద్వారా ధాన్యం అమ్మకం జరపచ్చు ఎప్పుడు అమ్ముకోవాలో కూడా తానే నిర్ణయించుకోవచ్చు అన్నారు.నమ్మకంతో ప్రభుత్వానికి ధాన్యం అమ్మి రైతులు మద్దతు ధర పొందాలన్నారు.

# విజయ్‌పాల్‌కు రిమాండ్

● 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు
● కస్టడీకి ఇవ్వాలని కోరిన పోలీసులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. 11 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టు ముందుంచిన పోలీసులు.. విజయ్‌పాల్‌ను రిమాండ్‌కు ఇవ్వాలని కోరారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సి ఉం దని తెలిపారు. వాస్తవాలు రాబట్టేందుకు ఇంటరాగేషన్ అవసరమని పేర్కొ న్నారు. రఘురామకు చిత్రహింసల కేసులో విజయ్‌పాల్ పాత్ర కీలకమని కోర్టు దృష్టికి తెచ్చారు. చిత్రహింసల వెనుక సూత్రధారులను కనుగొనాల్సి ఉందని పోలీసులు తెలిపారు. రిమాండ్ రిపోర్టు పరిశీలించిన న్యాయమూర్తి విజయ్‌పాల్‌కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో విజయ్‌పాల్‌ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. రఘురామకృష్ణరాజును కస్టడీలో తీవ్రంగా వేధించారని, సీఐడీ కార్యాలయానికి వెళ్లిన వ్యక్తి నడవలేని స్థితిలో వచ్చారని ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు." రఘురామ కాళ్లను తాళ్ల తో కట్టేసి కొట్టారు. ఆయన్ను చంపడానికి ప్రయత్నించారు. తనపై దాడి విష యాన్ని రఘురామ కోర్టులో చెప్పారు. తప్పుడు నివేదిక ఇచ్చిన జీజీహెచ్ వైద్యులూ నిందితులే. ఈ కేసులో ఇప్పటి వరకు 27 మందిని విచారించాం. నాడు విచారణ సందర్భంగా ఉన్నవారినీ విచారించాం. రఘురామపై దాడి జరిగినట్లు నిర్ధరణకు వచ్చాం. ఆయనను వేధించిన విషయం వీడియో తీసి అప్పటి పెద్దలకు పంపించారు. వారు ఎవరనేది త్వరలో తేలుతుంది" అని రాజేంద్రప్రసాద్ తెలిపారు.

# తెలుగువారి ఆత్మగౌరవం ప్రతిబింబించేలాలి

● తపాలా స్టాంప్ ల ఆవిష్కరణ పై పెమ్మసాని స్పష్టత
● ఫిలాటెలిక్ అడ్వైజరీ కమిటీ(పి.ఏ.సీ) సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని వెల్లడి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :'భారతదేశ సంప్రదాయం, చరిత్రకారులు ఘనతను ప్రతిబింబించడంతోపాటు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఫిలాటెలి ఆవిష్కరణలు జరగాలి.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు.ఢిల్లీలో గల స్థానిక డాక్ భవన్ లో జరిగిన ఫిలా టెలిక్ అడ్వైజరీ (పి.ఎ.సి - తపాలా స్టాంపుల విభాగం) ప్రత్యేక సమావేశం డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిలాటెలిక్ నూతన కార్యక్రమాలను రూపొందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపదను సంరక్షించడం, దేశ ప్రగతిశీల దృక్పథంలో లోతైన సంబంధాలను పెంపొందించేలా ఫిలాటెలి భవిష్యత్ కార్యక్రమాలు ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.కార్యక్రమంలో భాగంగా గతంలో జరిగిన జిల్లా, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ ల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. కాగా త్వరలో విడుదల చేయబోవు తపాలా స్టాంపుల విషయంలో పెమ్మసాని గారు ఒక స్పష్టమైన ఆదేశాలను సూచించారు. ఏఎన్ఆర్ శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో సెప్టెంబర్ లో విడుదల చేసిన (అక్కినేని నాగేశ్వరరావు) గారి స్మారక తపాలా స్టాంపు విడుదలలోను పెమ్మసాని గారి చొరవ ప్రధానమైనదని చెప్పవచ్చు.
ఈ కార్యక్రమంలో 20 వినూత్న స్టాంపులతో పాటు మొత్తం 51 తపాలా స్టాంపులకు ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ(లోక్ సభ) దేవ్ సింహ చౌహన్, ఎంపీ (రాజ్యసభ) ఎస్ సెల్వే గానా బాతి, సెక్రటరీ శ్రీమతి వందిత కౌల్, డైరెక్టర్ జనరల్ సంజయ్ శరణ్ తదితర గౌరవనీయ సభ్యులు పాల్గొన్నారు.

శాసనసభ్యుల అవగాహన

# కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్

ఆహ్వానించిన స్పీకర్, డిప్యూటీ స్పీకర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ గౌరవనీయ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారు, ఉపస్పీకర్ రఘురామ కృష్ణ రాజు బుధవారం ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, అయ్యన్న పాత్రుడు, రఘురామ కృష్ణ రాజులు త్వరలో జరుగనున్న 16వ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నూతన సభ్యుల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఓం బిర్లాని ఆహ్వానించారు. ఓం బిర్లా ఆ ఆహ్వానాన్ని గౌరవంగా స్వీకరించి, ప్రతిపాదిత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి లోక్‌సభ కార్యదర్శులయం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

# పార్లమెంటులో మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ప్రస్తావన



న్యూ ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మానస పుత్రిక మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టును త్వరలోనే పట్టాలెక్కించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలను త్వరలోనే తొలగించనున్నారు. మూసీపై పార్లమెంట్‌లో చర్చ జరిగింది. పార్లమెంటులో మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ప్రస్తావన వచ్చింది. నదీ పునర్జీవనం కోసమే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున కూల్చివేతలు ఉండవని రాష్ట్ర ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. పెద్దఎత్తున ప్రజలను నిరాశ్రాయులు చేయమని కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. అవసరం మేరకు మాత్రమే తొలగింపులు తరలింపు చేస్తామని పేర్కొంది.తొలగింపులు, తరలింపులు చెస్తే బాధిత కుటుంబాలకు తగిన విధంగా సహాయ పునరావాస చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. నదీ పునర్జీవనం కోసం భూసేకరణకు, భూములు కోల్పోయే బాధిత కుటుంబాలకు విషయంలో సంబంధిత చట్టాల ప్రకారం ముందుకు వెళ్తామని కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మూసీ నదీ గర్భం నుంచి, బఫర్ జోన్ నుంచి తరలించే వారికోసం మానవతా దృక్పథంతో 15 వేల ఇళ్లను కేటాయించినట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. నదీ పునర్జీవం, కాలుష్య నివారణ , వరదల బారి నుంచి కాపాడేందుకే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. బాధిత కుటుంబాల కోసం వారి జీవన ప్రమాణాలకు మద్దతు కోసం ఒక కమిటీని కూడా నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, ప్రజల నుంచి వస్తున్న ఆందోళనలు గురించి రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి ప్రస్తావించారు. సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వక సమాధానంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు వివరాలు వెల్లడించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వానికి మానస పుత్రిక మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టును త్వరలోనే పట్టాలెక్కించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలను త్వరలోనే తొలగించనున్నారు. దీనిపై మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌ఎఫ్‌డీసీఎల్) సన్నాహాలు చేస్తోంది. ఈ తొలగింపులో సర్వం కోల్పోయే కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. సంబంధిత కుటుంబాల జాబితాను కొద్ది రోజుల్లో ప్రకటించనున్నారు. మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉంది. మొదటి దశలో మూసీ ప్రవహిస్తున్న ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తారు. అంటే దీని పరిధిలో ప్రస్తుతం నదీగర్భం మూసీకి అటూ ఇటూ ఉన్న ప్రాంతం (కట్టలు) మాత్రమే వస్తాయి. రెండో దశలో మూసీ నదికి అటూ ఇటూ 50 మీటర్ల పరిధిలోని బఫర్‌జోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు. అయితే డీపీఆర్‌ను మాత్రం ఒకే ప్రాజెక్టు కింద రూపొందిస్తారు. పనులు నిరంతరాయంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగేందుకే ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తిచేయాలని సర్కారు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అందునా.. మొదటి దశ పనులు మొదలుపెట్టిన కొద్దిరోజులకే రెండోదశకు అవసరమైన కార్యాచరణ మొదలు పెడతారని సమాచారం. మూసీ నది గర్భంలో కొన్ని ఇళ్లే ఉండటం, బఫర్‌జోన్ పరి?ధికొచ్చేసరికి ఎక్కువ ఇళ్లు ఉండటమూ రెండు దశల్లో ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రధాన కారణం అన్న భావన వ్యక్తమవుతోంది. మూసీ నది గర్భంలో ప్రభుత్వం గుర్తించిన దాని ప్రకారం 1600 ఇళ్లు ఉన్నాయి. ఈ కుటుంబాల్లో చాలామందిని ఇప్పటికే ఖాళీ చేయించి అక్కడి నుంచి తరలించారు. ఫలితంగా ప్రాజెక్టు తొలి దశను త్వరితగతిన ప్రారంభిం చుకునేందుకు వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. బఫర్‌జోన్‌తో కలుపుకొంటే సుమారు 13వేల మంది వరకు ఇళ్లను కోల్పోతున్నారని అంచనా వేశారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో కూడా చర్చించారని సమాచారం. కాగా ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏడాదిన్నర సమయం పడుతుందని... మొత్తం ప్రాజెక్టును ఆరేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో ప్రస్తుతం మూసీకి అటూ ఇటూ రిటెయినింగ్ వాల్ నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. వాల్ మధ్యలో ఉన్న మూసీ నదిని శుద్ధి చేసి.. అటూ ఇటూ కట్టలను సుందరీకరణ చేయాలని భావిస్తోంది. ఇక బఫర్‌జోన్‌లో మూసీ నది వెంబడి 55 కిలోమీటర్ల మేర రెండు వైపులా విశాలమైన రహదారిని నిర్మిస్తారు. అటూ ఇటూ రహదారుల ప్రక్కన ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

●పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత 20ఏళ్లుగా ప్రజలకొరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక సేవకుడిగా పనిచేస్తున్నానని కరీం నగర్ నియోజకవర్గం పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు స్పష్టం చేశారు. బుధవారం మార్నింగ్ వాకింగ్ లో భాగంగా ఆదిలాబాద్ స్టేడియం మరియు ఇండోర్ స్టేడియంలో మైదానంలో పట్టభద్రులను కలసి సమస్యలను అడిగి తెలుసుకున్న పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. ఈ కార్యక్రమము అనంతరం వివిధ గ్రామాల పర్యటించి అక్కడున్న పట్టభద్రులతో సమావేశమయ్యి ఓటు పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆదిలాబాద్ చుట్టూ గిరిజనులు ఎక్కువగ ఉన్నందున గిరిజన యూనివర్సిటీ కి కృషి చేసి గిరిజనుల విద్యభివృదికి తొడ్పాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ వారి మద్దతు కోరడం వారికి వున్నా సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగారు. ప్రైవేట్ స్కూల్స్ కి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఏ చిన్న ఇష్యూ అయినా స్కూళ్లపై దాడులు చేస్తున్నారని తెలిపరు ఈ సమస్య పరిష్కారానికై ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ చట్టం తీసుకువచ్చేలా కృషి చేయాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయివేట్ స్కూల్స్ టీచర్స్ కు వర్తించేలా కృషి చేయాలని, యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని అవసరమనుకుంటే ఆదిలాబాద్ టు హైదరాబాద్ పాదయాత్ర కూడా చేస్తానని హామీ ఇచ్చిన పట్టపద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు, ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు రంగినేని పవన్ రావు, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, దేవేంద్ర పటాస్కర్ హామీరుద్దీన్, ఆరె నవీన్, ఎండి ఆసిఫ్, ప్రమోద్ రెడ్డి, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.


# జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఇంకా అదుపులోకి రాని మంటలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నగరలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పాలిథిన్ సంచులు తయారయ్యే ఎస్-ఎస్వి ఫ్యాబ్ పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం మంటలు మొదలయ్యాయి. రాత్రి దాదాపు 1గంట ప్రాంతంలో మూడంతస్తుల భవనం 75 శాతం కూలింది. కింది అంతస్తులో భారీ మొత్తంలో ప్లాస్టిక్‌కు సంబంధించిన ముడి సరుకు ఉంది. ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. దీంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. పాలిథిన్ సంచులు తయారయ్యే ఎస్ఎస్వి ఫ్యాబ్ పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. రాత్రి దాదాపు 1గంట ప్రాంతంలో మూడంతస్తుల భవనం 75 శాతం కూలింది. కింది అంతస్తులో భారీ మొత్తంలో ప్లాస్టిక్‌కు సంబంధించిన ముడి సరుకు ఉంది. నిన్నటి నుండి మంటలను అదుపుచేసేందుకుఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం వరకు మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేస్తున్నారు. పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. భారీ మంటల దాటికి పూర్తిగా కాలీ.. మొత్తం నాలుగు అంతస్థుల భవనం కూలిపోయింది. ఇంకా పరిసర ప్రాంత వాసులు భయం గుప్పిట్లో ఉన్నారు. కాగా నగరంలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సదరు పరిశ్రమ యాజమాన్యంతోపాటు స్థానికులు వెంటనే స్పందించి.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఆరు ఫైరింజన్లతోపాటు 20 వాటర్ ట్యాంకర్లతో అగ్నిమాపక సిబ్బంది.. ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే పరిశ్రమలో మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. దాదాపు నాలుగు గంటలుగా వాటిని అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. కానీ సాధ్యం కావడం లేదు. ఆ క్రమంలో మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు వారు మరింత శ్రమిస్తున్నారు. మరోవైపు భారీగా మంటలు ఎగసిపడుతుండడంతో.. ముందస్తు చర్యల్లో భాగంగా పరిసర ప్రాంతంలోని ప్రజలను అగ్ని మాపక సిబ్బంది ఖాళీ చేయిస్తున్నారు. మరోవైపు అగ్ని మాపక శాఖ నిర్లక్ష్య వైఖరిపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రమాదంపై ఫిర్యాదు అందిన వెంటనే రెండు ఫైరింజన్లు మాత్రమే ఘటన స్థలానికి చేరుకున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో మంటలు రెండో అంతస్తుకు సైతం వ్యాపించాయని వారు వివరిస్తున్నారు. ఆ తర్వాత మరిన్ని ఫైరింజన్లు వచ్చినా మంటలను మాత్రం అదుపులోకి తీసుకు రాలేక పోయారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే మంటలు అదుపులోకి తీసుకు వచ్చేందుకు గంటలు గంటలుగా ప్రయత్నిస్తున్న అవి విఫలం కావడంతో అగ్నిమాపక సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అదీకాక ఈ ఫ్యాక్టరీలో వేస్టేజ్ చాలా ఉందని.. అందువల్ల అగ్నికీలలు అదుపులోకి రావడం లేదనే వాదన స్థానికంగా వినిపిస్తోంది. అయితే జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్, స్థానికులు సహాయంతో అగ్నిమాపక సిబ్బంది మరికొన్ని గంటల్లో మంటలు అదుపులోకి తీసుకు వచ్చే అవకాశముందని తెలుస్తోంది. అయితే ఈ అగ్ని ప్రమాదంలో ఎవరైనా మరణించారా.. ఎవరికైనా గాయాలయ్యాయా.. అనే విషయం మాత్రం వెల్లడికాలేదు. ఈ ప్రమాదానికి గల కారణాలు కూడా తెలియ రాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా ఈ ప్రమాదం.. షార్ట్ సర్క్యూట్ కారణంగానా? లేకుంటే మానవ తప్పిదమా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

# కాంగ్రెస్ పాలన బిఆర్ఎస్ పాలనలాగే ఉంది

● ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు
●మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో పాలన-పరిపాలన తీరులో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలది ఒకే పంథా కొనసాగిస్తూ, కేవలం ప్రజలను నమ్మించేందుకు విమర్శలు-ప్రతివిమర్శలకు పరిమితమవుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు.బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో కే టాక్స్ వసూళ్లకు పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్ టాక్స్ వసూళ్లు చేస్తోందంటూ ఆరోపణలు గుప్పించారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్ అయితే.. కుడికన్ను రేవంత్ రెడ్డిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. నాడు మియాపూర్ భూముల వ్యవహారం, మూసీ సుందరీకరణ, ప్రాజెక్టులకు భూసేకరణ, పార్టీ ఫిరాయింపులు, డ్రగ్స్ కేసుల్లో విమర్శలకు మాత్రమే పరిమితమై, ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆలోచన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. అప్పుడు కేసీఆర్ ఫాంహౌస్ నుంచి పాలన చేస్తే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. ఆదానీకి సంబంధించిన డొనేషన్ ను తిరస్కరించామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాన్ని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడానికి కారకులైన కాంట్రాక్టర్ల నుంచి తీసుకున్న డొనేషన్లను రేవంత్ రెడ్డి ఎందుకు వాపస్ ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చెరువులను ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి కోట్లాది రూపాయలు దండుకున్న ఆక్రమణదారులు, బిల్డర్ల నుంచి వచ్చిన విరాళాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా 6 మోసాలు, 66 అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థతను, వైఫల్యాల పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. బీర్లు అమ్ముకోవడం.. భూములు అమ్ముకోవడం. కూలగొట్టడం.. కొల్లగొట్టడం. దోచుకోవడం.. దాచుకోవడమేనంటూ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది: కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రైతన్నలు రుణం తీరక, కొత్త రుణాలు పుట్టక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇంత జరుగుతున్నా రైతు భరోసా మీద వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మాత్రం చలనం కలగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు విడతలుగా రూ.20 వేల కోట్ల రైతు భరోసా ఎగ్గొట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రూ.15 వేల రైతు భరోసా కోసం రైతులు, కౌలు రైతులు ఎదురు చూస్తున్నారని, రూ.12 వేల రైతు భరోసా కోసం రైతు కూలీలు ఆశగా చూస్తు న్నారని ఆయన అన్నారు. రెండు పంటలకే రైతు బంధు ఇస్తారా.. మూడో పంటకు ఇవ్వరా? అంటూ అధికారం చేపట్టిన కాంగ్రెస్.. మొదటి పంటకే పెట్టుబడి సాయం అందిం చకుండా అన్నదాతలు బిక్కమ్మొఖం వేయాల్సిన పరిస్థితులు తెచ్చిందని మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. యాసంగి పోయి వానాకాలం వచ్చింది. వానాకాలం పోయి మళ్లీ యాసంగి వచ్చింది. నాడు గల్లా ఎగరేసిన రైతు నేడు నేలచూపులు చూస్తున్నాడు. బీఆర్ఎస్ హయాంలో ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసిన రైతన్న నేడు ఆత్మన్యూనతతో ఉన్నాడు. రుణం తీరక, కొత్త రుణం లేక, అప్పుపుట్టక రైతన్న ఆగమైపోతున్నాడు. ఇంత జరుగుతున్నా రైతు భరోసా మీద వేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మాత్రం చలనం లేదు. రైతు భరోసా కోసం అన్నదాతలు ఆశగా ఎదురుచూ స్తున్నారు. ఎన్ని ఎకరాలకు ఇస్తారో, ఎప్పుడు ఇస్తారో, అసలు ఇస్తారో లేదో ఇప్పటివరకూ స్పష్టత లేదు. రైతు భరోసా సాయం సున్నా, రుణమాఫీ అరసున్నా, రైతు బీమా గుండు సున్నా. కాంగ్రెస్ కఠిన గుండెలు కరిగేదెన్నడు?. రాష్ట్రంలో రైతన్నల కష్టాలు తీరేదెన్నడు?. జాగో తెలంగాణ. తెలంగాణలో ఫించన్ల కోసం వృద్ధులు రోడ్డెక్కుతారని ఎవరనుకున్నారు?. టంచన్‌గా అకౌంట్‌లో పడే పైసలు ఆగిపోతాయని ఎవరునుకున్నారు?. మూసీ బ్యూటిఫికేషన్ కోసం రూ.1.50 లక్షల కోట్లు వెదజల్లే సీఎం కనికరం లేకుండా వృద్ధుల పెన్షన్లు ఆపుతారని ఎవరనుకున్నారు?. మందుబిల్లల కోసం కొడుకులు, కోడళ్ల దగ్గర చేయిచాచే అవసరమే లేని రోజుల నుంచి మళ్లీ వేడుకునే 'మార్పు' వస్తుందని ఎవర నుకున్నారు?. అణువణువునా కర్కశత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఇక్కట్లే ఉంటా యని ఎవరనుకున్నారు?. మార్పు ఇంత మోసగిస్తుందని ఎవరనుకున్నారు?" అంటూ ట్వీట్ చేశారు.

సూర్య

features@suryaa.com



కలర్స్

LIFE IS A RAINBOW

సూర్య
విజయవాడ
గురువారం
28 నవంబర్ 2024



# ప్రతిపక్ష హోదా లెక్కలేంటి?




**మేం ప్రజా పక్షం కనుక ప్రతిపక్షహోదా ఇవ్వాలంటున్న జగన్**


**జనం 11 సీట్లకే పరిమితం చేస్తే హోదా ఎలా వస్తుందంటున్న కూటమి**

**ప్రతిపక్ష హోదా కు కనీసం పదిశాతం సీట్లు ఉండాలన్న అధికార పక్షం**

**ఏడు రాష్ట్రాల్లో ఆ హోదా దక్కించుకోలేని పార్టీలు**

**ప్రతిపక్ష హోదా లెక్కలేంటి? మేం ప్రజా పక్షం కనుక ప్రతిపక్షహోదా ఇవ్వాలంటున్న జగన్‌జనం 11 సీట్లకే పరిమితం చేస్తే హోదా ఎలా వస్తుందంటున్న కూటమిప్రతిపక్ష హోదా కు కనీసం పదిశాతం సీట్లు ఉండాలన్న అధికార పక్షం ఏడు రాష్ట్రాల్లో ఆ హోదా దక్కించుకోలేని పార్టీలు తెలుగు రాష్ట్రాల్లో ఏపీ ప్రతిపక్ష హోదా కోల్పోయి అవమానంతో జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి కూడా వెళ్లకుండా ఇంట్లో కూర్చున్నాడు. కేవలం ప్రస్తుతానికి పార్టీ ఆఫీసుకే పరిమితమయ్యాడు. ఇక తెలంగాణలో భారతీయ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రతిపక్ష హోదాను దక్కించుకున్నా మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు అసెంబ్లీకి రాకుండా ఇంటికే పరిమితమయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వాడి వేడిగా ఉన్నాయి. అంతెందుకు దేశంలో 2024లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని పార్టీలు ప్రతిపక్ష హోదాను కోల్పోయాయి. ప్రధానంగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు రాష్ట్రాల్లో ప్రతిపక్షానికి హోదాకు తగిన సీట్లు రాకపోవడం చర్చగా మారింది. ఒకప్పుడు దేశంలో రెండంకెలకే పరిమితమైన బిజేపీ ఇప్పుడు తిరుగులేని శక్తిగా మారింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ఎన్నికల ఫలితాలకు సంబంధించి తెర మీదకు వస్తున్న కొత్త లెక్కలు దేశ రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెర తీస్తున్నాయి. గతానికి భిన్నంగా ఇటీవల కాలంలో ఆయా రాష్ట్రాలకు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో ఎప్పుడూ కనిపించని కొత్త ధోరణి కనిపిస్తోంది. ఎన్నికలు జరిగినప్పుడు అధికార.. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి వచ్చే ఓట్లు.. సీట్ల లెక్కలో తేడాలు ఉండొచ్చు. కానీ.. అంతిమంగా అధికార పక్షాన్ని ప్రశ్నించేలా ప్రతిపక్షాన్ని ప్రజలు ఇస్తుంటారు. ఇటీవల కాలంలో ఆ తీరు మారుతోంది. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదాకు రావాల్సిన ఓట్లు.. సీట్లు రాని పరిస్థితి నెలకొంది. భారత రాష్ట్రాల రాజధానులు, రాష్ట్రాల అవతరణ తేదీలు, ఆయా రాష్ట్రాల్లోని మొత్తం జిల్లాలుదేశంలోనే మహారాష్ట్ర ఒక్క రాష్ట్రమే కాదు.. ప్రతిపక్ష నాయకుడు లేని రాష్ట్రాల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాల్యాండ్, సిక్కిం లాంటి రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీలు భారీ మెజారిటీతో విజయాన్ని నమోదు చేశాయి. మహారాష్ట్ర రాజీకాయాలు గత అయిదు సంవత్సరాలుగా థ్రిల్లర్ సినిమాకు తలపించే విధంగా ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికలు ముగిసినా కొన్ని తేలని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. ఎన్నికల్లో ఆరు ప్రధాన పార్టీలు రెండు కూటములుగా తలపడ్డాయి. అయితే ఎన్నికల ఫలితాలు మాత్రం వార్ వన్ సైడే అన్నట్లు వెలువడ్డాయి. అధికార మహాయుతి పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించింది.



## గుజరాత్‌లో...

ప్రధాన మంత్రి సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో బిజేపీ తిరుగులేని మెజారిటీ సాధించింది. ఇక్కడ మొత్తం 182 సీట్లు ఉంటే అందులో బీజేపీకి 161 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 13, ఆమ్‌ఆద్మీ పార్టీకి 5, సమాజ్ వాదీ పార్టీకి ఒకటి, ఇతరులకు రెండు సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ ఇక్కడ కూడా ప్రతిపక్ష హోదాను కోల్పోయింది. అధికారికంగా హోదా ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వొచ్చు. అయినా ఇవ్వలేదు. గతంలో ఇక్కడి నుంచి మోదీ ముఖ్యమంత్రిగా పనిచేయటం వల్ల ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



## ఆంధ్రప్రదేశ్‌లో

బీజేపీ కూటమి ఉన్న రాష్ట్రాల్లో దక్షిణాదిన చెప్పుకోదగింది ఆంధ్రప్రదేశ్. ఏపీలో ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీలు. ఆ తరువాత జనసేన పార్టీ, బీజేపీ, కమ్యూనిస్టులు, ఇతర పార్టీలు ఉన్నాయి. జూన్‌లో అధికారం ఎన్‌డీఏ చేపట్టింది. తెలుగుదేశం, జనసేన, బీజేపిలు కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేసి తిరుగులేని మెజార్టీ సాధించాయి. అప్పటి వరకు తిరుగులేని శక్తిగా అధికారంలో ఉన్న వైఎస్సార్‌సీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. 175 స్థానాలున్న ఏపీలో కేవలం 11 సీట్లకు వైఎస్సార్‌సీపీ పరిమితం కావడంతో ప్రతిపక్ష హోదాను వైఎస్సార్‌సీపీ కోల్పోయింది. సీట్లు తక్కువున్నా ఓట్ల పర్సెంటేజీ 40శాతం వరకు ఉందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ముఖ్యమంత్రి కోర్టుకు ఎక్కినా ప్రతిపక్ష హోదా దక్కలేదు.




## మణిపూర్‌లో...

మణిపూర్‌లోనూ ఇదే పరిస్థితి ఏర్పడింది. అయితే ఇక్కడ ఎన్‌డీఏ కూటమికి 50 సీట్లు రాగా కాంగ్రెస్‌కు కేవలం 5 సీట్లు మాత్రమే వచ్చాయి. ఇతరులు మరో ఐదు సీట్లు సాధించారు. బిజేపీకి స్వతహాగా ఇక్కడ 37 సీట్లు వచ్చాయి. అసెంబ్లీలో మొత్తం సీట్లు 60 ఉన్నాయి. ఇక్కడ కూడా బిజేపీకి పూర్తి మెజారిటీ వచ్చింది.




## అరుణాచల్ ప్రదేశ్...

ఇక్కడ గిరిజనులు బిజేపీకి జై కొట్టారు. అసెంబ్లీలో మొత్తం 60 సీట్లు ఉంటే 59 సీట్లు గిరిజనులకు రిజర్వు అయ్యాయి. అరునాచల్ ప్రదేశ్‌లో గిరిజనులు అధికంగా ఉన్నారు. బిజెపి 46 సీట్లలో విజయం సాధించింది. నేషనల్ పీపుల్స్ పార్టీ 5 చోట్ల, ఎన్‌సీపీ 3 చోట్ల, పీపుల్స్‌పార్టీ అరుణాచల్ ప్రదేశ్ 2 సీట్లు, కాంగ్రెస్ పార్టీ 1 సీటు, స్వతంత్రులు 3 సీట్ల లో విజయం సాధించారు. ఇక్కడ కూడా ప్రతిపక్ష హోదా పార్టీలకు దక్కలేదు. కాంగ్రెస్ ఘోరంగా ఓటమిపాలైంది.



## సిక్కింలో...

సిక్కింలో బీజే పీకి అక్కడి ప్రజలు అవకాశం ఇవ్వలేదు. పోటీ చేసిన పార్టీల్లో రెండు పార్టీలకు మాత్రమే సీట్లు వచ్చాయి. మొత్తం 32 అసెంబ్లీ సీట్లు ఉన్న రాష్ట్రంలో సిక్కిం క్రాంతికారి మోర్చా పార్టీకి 31 సీట్లు రాగా ఎస్‌బిఎఫ్ అనే పార్టీకి ఒక్క సీటు వచ్చింది. అంటే ఇక్కడ హోదానే కాదు ప్రతిపక్షం జాడే లేకుండా పోయింది.నాగాలాండ్‌లో...మొత్తం 60 సీట్లు నాగాలాండ్ రాష్ట్రంలో ఉన్నాయి. నాగాలాండ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీపీపీ, బీజేపీ కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక్కడ ప్రాంతీయ పార్టీనే అధికారం చేపట్టింది. ఎన్‌డిపిపి- బిజేపీ 40-20 సీట్ల అవగాహనలో ఆ కూటమి 37 గెలుచుకుంది. రియోకు మద్దతు ఇస్తున్నట్లు కాంగ్రెస్ మిత్రపక్షమైన ఎన్సీపీ ప్రకటికడం గమనార్హం. నాగాలాండ్‌లో రాజకీయాలు ఎవరూ ప్రతి పక్షంలో ఉండటానికి ఇష్టపడలేదు. ఎమ్మెల్యేలందరూ ఇప్పుడు ఎన్‌డిపిపి- బిజేపీ ప్రభుత్వానికి మద్దతునిచ్చారు. అయితే, అసెంబ్లీలో ప్రతిపక్షం పూర్తిగా లేకపోవడం, శాసనసభ జవాబుదారీతనం లేకపోవడంతో రాష్ట్రాన్ని కొత్త అధోగతిలోకి నెట్టిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.




## మహారాష్ట్రలో...

ఇటీవల ఎన్నికలు జరిగిన మహారాష్ట్రలో కూడా ప్రతిపక్ష పార్టీ హోదా ఏ పార్టీకీ రాలేదు. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 సీట్లు ఉన్నాయి. ఇందులో బిజేపీకి 132 సీట్లు వచ్చాయి. పూర్తిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సీట్లు వచ్చాయి. అలాగే ఎస్‌హెచ్‌ఎస్ 57, ఎన్‌సీపీ 41, శివసేన 20, కాంగ్రెస్ 16, ఎంసీపీఎస్‌పి 10, ఎస్‌పి 2, జెఎస్‌ఎస్ 2, ఇతరులకు 9 సీట్లు దక్కాయి. మొత్తం 15 పార్టీలు మహారాష్ట్ర అసెంబ్లీకి పోటీ పడ్డాయి. ఈ ఎన్నికలు మహారాష్ట్ర రాజకీయాలో కురువృద్ధుడు అయిన శరద్ పవార్ ఘోర పరాజయం చవిచూశారు. ఇనేళ్ల ఆయన రాజకీయ ప్రస్థానంలో ఆయన పార్టీ కేవలం 10 సీట్లు మాత్రమే సాధించడం అవమానకరంగా మారింది . అలాగే మహారాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక బాలాసాహెబ్ ఠాక్రేకు వారసుడైన ఉద్ధవ్ ఠాక్రేకు కూడా కేవలం 20 దక్కాయి. వీరిద్దరి పార్టీలు రెండుగా చీలి పోవడం వల్లనే వీరి రాజకీయ దుస్థితికి కారణమని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నికలు ముగిసిన ప్రతిపక్ష కూటమిలో ఏ పార్టీకి కూడా కనీసం 10 శాతం సీట్లు కూడా రాలేదు. దీంతో మూడు పార్టీలు కలిసి ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకుంటాయా? లేక ఆ పదవి కోసం కూడా పార్టీల మధ్య కుమ్ములాటలు ఉంటాయా? అనేది పెద్ద ప్రశ్నగా మారింది. ఎన్‌డీఏ కూటమిలో ఉన్న పార్టీలను పక్కన బెడితే ప్రతిపక్షంగా ఉన్న ఇండియా కూటమికి ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితి ఏర్పడింది.

## ఓటర్ల తీర్పు



ఏకపక్షంరాష్ట్రాల్లో ఎక్కడ చూసినా జాతీయ పార్టీలు కానీ, ప్రాంతీయ పార్టీలు కానీ గెలుపు ఓటముల విషయంలో ఒక పార్టీకి పూర్తి మెజారిటీ వస్తే రెండో పార్టీకి సంపూర్ణ ఓటమి లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఎప్పుడు కూడా సందిగ్ధమైన తీర్పును ప్రజలు ఇవ్వలేదు. ఏదో ఒక పార్టీకి సంపూర్ణ మెజారిటీ ఇస్తూ వచ్చాయి. దేశంలోని ఏడు రాష్ట్రాల్లో ప్రతిపక్షం లేని ప్రభుత్వాలు ఏర్పడ్డాయంటే మాయా, ఓటర్ల తీర్పా అనేది నేటికీ రాజకీయ నాయకులకు అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయి.

సూర్య
విజయవాడ
గురువారం
28 నవంబర్ 2024





## ఓనర్ పేరు ప్రస్తావించకుండానే ట్వీట్ చేసిన కేఎల్ రాహుల్..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ 2025 మెగా వేలం తర్వాత సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పోస్ట్ చేశాడు. కేఎల్ రాహుల్ 2022 నుంచి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ గా వ్యవహరించాడు. కానీ ఈసారి వేలంలోకి వచ్చిన అతను ఢిల్లీకి వెళ్లాడు. రాబోయే సీజన్ కోసం ్రాలో చేరిన తర్వాత ఎక్స్ లో ట్వీట్ చేశాడు. కోచ్లు, సహచరులు, లక్నో ఆధారిత ఫ్రాంచైజీ అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. అయితే ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా పేరును అతను ప్రస్తావించలేదు.

తో ఈ ప్రయాణాన్ని మరువలేనిదిగా చేసిన కోచ్లు, సహచరులు, అభిమానులకు కృతజ్ఞతలు. నమ్మకం, జ్ఞాపకాలు, శక్తి, తిరుగులేని మద్దతు ఇచ్చిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నాడు. జట్టు యజమాని సంజీవ్ గోయెంకా పేరును ప్రస్తావించలేదు. దీనిపై సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది. ఐపీఎల్ 2024 సందర్భంగా సన్రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన దూ-ఆర్-డై పోరులో ఎల్ఎస్జీ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో కెప్టెన్ రాహుల్ ను యజమాని సంజీవ్ గోయెంకా బహిరంగంగా దూషించాడు.

ఆ మ్యాచ్ లో ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఎస్ఆర్హెచ్ 10 ఓవర్లలో 66 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అందుకే రాహుల్ జట్టులో ఉండేందుకు ఇష్టపడలేదని ప్రచారం జరిగింది. అలాగే జట్టు యాజమాన్యానికి కూడా రాహుల్ ఉంచుకోవడం ఇష్టంలేక రిటైన్ చేసుకోలేదని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. కాగా కేఎల్ రాహుల్ ను ఢిల్లీ క్యాపిటల్స్ అతనిని రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. కోల్కతా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సిబి) మధ్య జరిగిన బిడ్డింగ్ వార్ జరిగింది. చివరికి ఢిల్లీ కొనుగోలు చేసింది.ఎల్ఎస్జీ ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ రిషబ్ పంత్ను 27 కోట్లకు కొనుగోలు చేసింది.

# హైబ్రిడ్ మోడల్లోనే ఛాంపియన్స్ ట్రోఫీ?




## సిద్ధమవుతున్న ఐసీసీ!

ఛాంపియన్స్ ట్రోఫీ (  2025) నిర్వహణపై ఐసీసీ చర్యలను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా టోర్నీ జరగాల్సి ఉంది. అయితే, భారత్ అక్కడికి వెళ్లేందుకు నిరాకరించడంతో హైబ్రిడ్ మోడల్కు అంగీకరించాలని పీసీబీకి ఇప్పటికే ఐసీసీ ఆఫర్లు ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ, పాక్ క్రికెట్ బోర్డు మాత్రం ఇంకా స్పందించిన దాఖలాలు లేవు. ఇవాళ మీటింగ్లో మాత్రం హైబ్రిడ్ మోడల్కు వెళ్లేందుకు ఐసీసీ నిర్ణయం తీసుకున్నట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఒకవేళ పాక్ అంగీకరించకపోతే మాత్రం ఆ జట్టు ఆర్థికంగా చాలా నష్టపోవాల్సిన పరిస్థితి. టోర్నీ వేదికను మార్చేందుకూ సిద్ధమేనని ఇప్పటికే ఐసీసీ నుంచి హెచ్చరికలూ వచ్చాయి. అయితే, పాక్ అంగీకరిస్తే మాత్రం మరో రెండు రోజుల్లో (నవంబర్ 29న) షెడ్యూల్ విడుదల చేసేందుకు ఐసీసీ సిద్ధమవుతోంది. హైబ్రిడ్ (  2025) మోడల్ ప్రకారం.. పాకిస్థాన్లో 10 మ్యాచ్లు జరిగే అవకాశం ఉంది. మరో ఐదు (అందులోనే ఒక సెమీస్, ఫైనల్) మ్యాచ్లను వేరే ప్రాంతంలో నిర్వహిస్తారు. భారత్ ఆడాల్సిన మ్యాచ్లను ఎక్కడ నిర్వహిస్తారనేది ఇంకా ఐసీసీ నిర్ణయించలేదు. దుబాయ్ లేదా అబుదాబీ వేదికల్లో జరిగే అవకాశం లేకపోలేదు. దక్షిణాఫ్రికాలో నిర్వహించినా ఆశ్చర్యపోనక్కర్లేదని క్రికెట్ వర్గాలు చెబుతున్నమాట. ఐసీసీ ఆఫర్ను అంగీకరించడం మినహా పాక్ ఎదుట మరో మార్గం ఉండకపోవచ్చు.

హైబ్రిడ్ మోడల్లో టోర్నీని (  2025) నిర్వహించేందుకు పాక్కు ఇప్పటికే ఆఫర్ ఇచ్చాం. వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ముందుకువచ్చాం. భారత్తో జరిగే మ్యాచ్లను యూఏఈ వేదికగా నిర్వహించాలని, ఒకవేళ టీమ్ ఇండియా ఫైనల్కు వస్తే ఆ మ్యాచ్ను దుబాయ్ లేదా అబుదాబీలో ఏర్పాటుచేయాలని ప్రతిపాదించాం. అంగీకరించని పక్షంలో తీవ్ర నిర్ణయాలను తీసుకొనేందుకు వెనుకాడం. టోర్నీ నిర్వహణే మాకు అత్యంత కీలకం. అందుకోసం ఏ ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నాం అని ఐసీసీ వర్గాలు వెల్లడించాయి.

# ఆస్ట్రేలియా-భారత్.. రెండో టెస్టుకూ గిల్ దూరం?



ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్లో శుభ్మన్ గిల్ వేలికి గాయమైన సంగతి తెలిసిందే. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆసీస్తో తొలి టెస్టులో గిల్ ఆడలేకపోయాడు. తాజాగా అతడి గాయంపై మరో కీలక విషయం బయటకొచ్చింది. వేలికి అయిన గాయం ఇంకా తగ్గలేదని సమాచారం. దీంతో ప్రైమ్మినిస్టర్స్ జట్టుతో రెండు రోజుల వార్మప్ మ్యాచ్లో ఆడటమూ కష్టమే. అదేవిధంగా అడిలైడ్ వేదికగా పింక్బాల్ టెస్టుకూ అందుబాటులో ఉండకపోవచ్చని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. గిల్కు కనీసం రెండు నుంచి మూడు వారాలపాటు విశ్రాంతి అవసరమని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. ఆ తర్వాతే అతడి గాయాన్ని చెక్ చేసే అవకాశం ఉంది.

శుభ్మన్ గిల్కు కనీసం 14 రోజుల విశ్రాంతి అవసరమని వైద్యబ్బాఎందం సిఫార్సు చేసింది. వార్మప్ మ్యాచ్లో ఆడడు. ఇక రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. అప్పటికి గాయం పరిస్థితిని పరిశీలించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. అప్పటికీ పూర్తిగా కోలుకోకపోతే మాత్రం రెండో టెస్టుకు దూరం కావడం ఖాయమే. ఇదంతా జరగాలంటే గాయం నుంచి ఎంత త్వరగా కోలుకుంటాడనేది కీలకం. గాయం తగ్గితే మాత్రం రెండో టెస్టుకు ముందు ప్రాక్టీస్ సెషన్లో సాధన చేస్తాడు. అప్పుడే తుది జట్టుపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

షమీ ఎప్పుడు వస్తాడో?

సీనియర్ పేసర్ మహ్మద్ షమీ ఆసీస్కు వెళ్లడంపై ఇంకా సందిగ్ధం నెలకొంది. రంజీ ట్రోఫీలో తన ఫామ్, ఫిట్నెస్ను నిరూపించుకున్నాడు. ఐపీఎల్ మెగా వేలంలోనూ మంచి ధరను సొంతం చేసుకున్నాడు. రెండో టెస్టు నాటికి ఆసీస్కు చేరుకోవడం ఖాయమనే వార్తలు వస్తున్నా.. అలాంటి చర్చలేమీ జరగలేదనే వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. షమీని ఆసీస్కు పంపించడంపై ఎలాంటి సమాలోచనలు జరగలేదు. అక్కడి మైదానాలు ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామమని తెలుసు. ఇప్పటికే జట్టులో పేసర్లు చాలామంది ఉన్నారు. పెర్త్లోనూ ఫాస్ట్బౌలర్లు సత్తా చాటారు అని తెలిపాయి.

తుది జట్టులో ఎవరు ఉంటారు?

ఆస్ట్రేలియాతో రెండో టెస్టుకు ఇంకా దాదావు పది రోజుల వ్యవధి ఉంది. తొలి టెస్టుకు దూరమైన రోహిత్ శర్మ మళ్లీ జట్టుతోపాటు చేరాడు. మరి అతడు ఎవరి స్థానంలో వస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

ఓపెనర్గా వచ్చిన కేఎల్ రాహుల్ కీలక ఇన్నింగ్స్తో ఆకట్టుకున్నాడు. ఇక దేవదత్ పడిక్కల్ కూడా రెండో ఇన్నింగ్స్లో ఫర్వాలేదనిపించాడు.

రోహిత్ వస్తే పడిక్కల్ను పక్కన పెట్టే అవకాశాలే ఎక్కువ. అయితే, ఇప్పుడు బ్యాటర్ల ప్లేస్మెంట్ కూడా చర్చనీయాంశమే. కెప్టెన్ రోహిత్శర్మ ఓపెనర్గా వస్తాడా? లేకపోతే ఫామ్లో ఉన్న కేఎల్ను కొనసాగిస్తారా? అనేది చూడాలి.

ఒకవేళ యశస్వితో ఇన్నింగ్స్ను రోహిత్ ప్రారంభిస్తే.. కీలకమైన వన్డౌన్లో కేఎల్ను ఆడించాల్సి ఉంటుంది. ఆ తర్వాత విరాట్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ రెడ్డి బ్యాటింగ్కు వస్తారు. పింక్బాల్ టెస్టు కోసం బౌలింగ్ విభాగంలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకుల అంచనా.



## రికార్డులన్నీ యశస్వివే.. కనీసం
# 40 సెంచరీలు బాదేస్తాడు

బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో తొలిసారి భారత క్రికెటర్ యశస్వి జైస్వాల్ ఆడుతున్నాడు. మొదటి టెస్టులోనే సెంచరీతో అదరగొట్టాడు. కఠినమైన పెర్త్ పిచ్పై ఆస్ట్రేలియా బౌలర్లను అడ్డుకొని శతకం చేయడంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి. ఈక్రమంలో ఆసీస్ ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్ కూడా యశస్విని అభినందించాడు. భవిష్యత్తులో ఎన్నో రికార్డులు అధిగమించే సత్తా అతడికి ఉందని వ్యాఖ్యానించాడు. తప్పకుండా 40 శతకాలను బాదేస్తాడని పేర్కొన్నాడు. యువ క్రికెటర్కు అద్భుతమైన నైపుణ్యం ఉందని.. అలాగే కొనసాగించేందుకు శ్రమించాలని సూచించాడు.

టెస్టుల్లో సెంచరీలు చేయాలంటే చాలా కష్టం. పరిస్థితులను త్వరగా అర్థం చేసుకోవాలి. ప్రత్యర్థి బౌలింగ్పై అంచనా ఉండాలి. ఇలాంటి లక్షణాలన్నీ యశస్వి జైస్వాల్కు ఉన్నాయి. తప్పకుండా 40 సెంచరీలకు పైనే సాధిస్తాడు. విదేశాల్లోని పిచ్లను కూడా తేలిగ్గా అర్థం చేసుకుంటాడు. వాటికి త్వరగా అలవాటుపడతాడు. మైదానం నలువైపులా షాట్లు కొట్టడం అతడి స్పెషాలిటీ. అదే సమయంలో కఠినమైన బంతులను వదిలేస్తాడు. అందుకే, యశస్విలో బలహీనతలను కనిపెట్టడం చాలా కష్టం. తక్కువే ఉంటాయని అనుకుంటున్నా. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేయగల నేర్పరి. వచ్చే మ్యాచుల్లో అతడిని అడ్డుకోలేకపోతే మాత్రం ఆసీస్కు ఇబ్బంది తప్పదు అని మ్యాక్సీ వెల్లడించాడు.

బుమ్రా అత్యుత్తమ స్థాయిలో ఉన్నాడు

ఆస్ట్రేలియాను తొలి టెస్టులో కుదేలు చేయడంలో యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీతోపాటు కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా ( ) కీలక పాత్ర పోషించాడు. ఆసీస్ టాప్ ఆర్డర్ను కకావికలం చేశాడు. భారత జట్టులో రెండు తరాలకు చెందిన అద్భుతమైన టాలెంటెడ్ క్రికెటర్లు ఉన్నారు. అందులో యశస్వి జైస్వాల్ ఒకరు కాగా.. మరొకరు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా. అతడి గురించి గతంలోనే ఓ మాట చెప్పా. కేవలం వికెట్ల సంగతి పక్కనపెడితే.. అతడిని ఎదుర్కోవాలంటేనే ప్రత్యర్థి బ్యాటర్లకు చాలా కష్టం. అతడికే సాధ్యమైన ప్రత్యేక బౌలింగ్ శైలితో బ్యాటర్లు ఎక్కువగా ఎడ్జ్ తీసుకొనే ప్రమాదం ఉంది. వేగంగా బంతులేయడమే కాకుండా నెమ్మదిగానూ సంధించి ఫలితం రాబడతాడు. అందుకే, అతడు ఓ కంప్లీట్ ప్యాకేజీ అని మ్యాక్సీ తెలిపాడు.

## ఒలింపిక్స్ విజేత బజరంగ్ పునియాపై సస్పెన్షన్ వేటు..



టోక్యో ఒలింపిక్స్లో కాంస్య పతకం సాధించిన భారత రెజ్లర్ బజరంగ్ పునియాపై సస్పెన్షన్ వేటు పడింది. జాతీయ జట్టు ఎంపిక ట్రయల్స్లో డోపింగ్ పరీక్ష కోసం నమూనాను సమర్పించడానికి నిరాకరించినందుకు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నాలుగేళ్ల పాటు సస్పెండ్ చేసింది. ఇదే నేరానికి సంబంధించి ్రా ప్రారంభంలో ఏప్రిల్ 23న బజరంగ్ పునియాను తాత్కాలికంగా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ నిషేధం నాలుగేళ్ల పాటు ఉంటుందని ప్రకటించింది.

సస్పెన్షన్ వేటు ఏప్రిల్ 23, 2024లో నుంచి నాలుగేళ్ల పాటు అమలులో ఉంటుందని పేర్కొంది. బజరంగ్ పునియా తనపై సస్పెన్షన్ వేటు వేయడంపై యాంటీ-డిసిప్లినరీ డోపింగ్ ప్యానెల్ (్రా)లో వెళ్లాడు. దీంతో మే 31న యాంటీ-డిసిప్లినరీ డోపింగ్ ప్యానెల్ అధికారక నోటీసులు వచ్చే సస్పెన్షన్ ను తాత్కాలికంగా ఎత్తివేసింది. ఏడీడీపీ ప్యానల్ సెప్టెంబరు 20, అక్టోబరు 4న భజరంగ్ ఇష్యూపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బజరంగ్ పునియా డోపింగ్ నిబంధలు ఉల్లంఘించినట్లు ఏడీడీపీ గుర్తించింది. ఆర్టికల్ 10.3.1 ప్రకారం ఆంక్షలకు భజరంగ్ అతనిపై సస్పెన్షన్ వేటును కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

దీంతో నాడా తాత్కాలికంగా ఎత్తివేసిన నిషేధాన్ని పునరుద్ధరించింది. ఆర్టికల్ 10.3.1 ప్రకారం అథ్లెట్ బాధ్యుడని 4 సంవత్సరాల కాలానికి అనర్హతకు బాధ్యత వహిస్తాడని ప్యానెల్ పేర్కొంది. నోటిఫికేషన్ వచ్చిన నుంచి అంటే 23.04.2024 నుంచి 4 సంవత్సరాల కాలానికి అథ్లెట్ అనర్హత వేటు కొనసాగుతోందని ప్యానెల్ వివరించింది. బజరంగ్ పునియా రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్కు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్నారు.

అందుకే డోపింగ్ నియంత్రణకు సంబంధించి తనకు అన్యాయం జరిగిందని బజరంగ్ ఆరోపించాడు. నమూనాలను అందించడానికి తాను ఎప్పుడూ నిరాకరించలేదని చెప్పాడు. డిసెంబర్ 2023లో తన నమూనాల కోసం పంపిన గడువు ముగిసిన టెస్టింగ్ కిట్ల వాడకంపై తన ఆందోళనలకు సంబంధించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కాగా నాడా తన చర్యలను సమర్థించుకుంది. విశ్లేషణ కోసం మూత్ర నమూనాను అందించాల్సిన అవసరం ఉందని స్పష్ట చేసింది. గడువు ముగిసిన కిట్లకు సంబంధించి నాడా నుంచి తగిన స్పందనలు అందిన తర్వాత, ఒక నమూనాను అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని బజరంగ్ పేర్కొన్నాడు.

## చిన్న వయస్సులోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోయిన ఆటగాళ్లు..



ఐపీఎల్ వేలం 2025 లో కొంత మంది కర్రాళ్లు అనుహ్య ధర పలికారు. ముఖ్యంగా పిన్న వయస్కులు ఈ ఐపీఎల్ లో వేలానికి వచ్చారు. ఐదుగురు యువ ఆటగాళ్లను వేలంలో ఫ్రాంచేజీలు కొనుగోలు చేశాయి. సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన 2025 మెగా వేలం సందర్భంగా బీహార్కు చెందిన 13 ఏళ్ల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్కు రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం అతన వయస్సు 13 ఏళ్ల 243 రోజులు. అతను ఐపీఎల్ చరిత్రలో వేలంలోకి వచ్చిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు.

సూర్యవంశీ కోసం రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడ్డాయి. చివరికి అతన్న రాజస్థాన్ రాయల్స్ దక్కించుకుంది. వైభవ్ సూర్యవంశీ ఆస్ట్రేలియా -19తో జరిగిన యూత్ టెస్ట్ మ్యాచ్లో కేవలం 62 బంతుల్లో 104 పరుగులు చేసి అంతర్జాతీయ శతకం సాధించిన అతి పిన్న వయస్కుడైన బ్యాటర్ అయ్యాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో అతను 12 సంవత్సరాల వయస్సులో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసాడు. ఈ ప్రతిష్టాత్మక దేశీయ టోర్నమెంట్లో పాల్గొన్న అతి పిన్న వయస్కులలో ఒకడుగా నిలిచాడు.

ముంబైకి చెందిన 17 ఏళ్ల ఆశాజనక క్రికెటర్ ఆయుష్ మ్హాత్రే ఐపీఎల్ 2025 మెగా వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ () దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్లో, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో అతని అద్భుతమైన ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. రంజీ ట్రోఫీలో మహారాష్ట్రపై 176 పరుగులు చేశాడు ఆయుష్ మ్హాత్రే. ఫస్ట్-క్లాస్ కెరీర్లో ఐదు మ్యాచ్లో 35.66 సగటుతో 321 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ కూడా ఉంది.

ఆఫ్ఘనిస్తాన్కు చెందిన 18 ఏళ్ల స్పిన్నర్ అల్లా ఘజన్ఫర్ 2025 మెగా వేలం సందర్భంగా ముంబై ఇండియన్స్కు రూ. 4.8 కోట్లకు కొనుగోలు చేసింది. మాజీ ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ దవ్లత్ అహ్మద్జాయ్ మార్గదర్శకత్వంలో ఫాస్ట్ బౌలర్ నుంచి మిస్టరీ స్పిన్నర్గా మారాడు. అతను 2024 -19 ప్రపంచ కప్ సమయంలో గుర్తింపు పొందాడు. నాలుగు మ్యాచ్లలో ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. ఐర్లాండ్పై తన ్రా అరంగేట్రం చేసాడు. బంగ్లాదేశ్తో జరిగిన ఒకే మ్యాచ్లో అతను ఆరు వికెట్లు తీసుకున్న అద్భుతమైన ప్రదర్శనతో సహా ఎనిమిది వన్డేల్లో 12 వికెట్లు తీశాడు.

## ఐసీసీ టెస్టు ర్యాంకింగ్‌లో
# నెంబర్-1 బౌలర్ మనోడే..



టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్లో దూసుకుపోయాడు. పెర్త్ టెస్ట్ మ్యాచ్లో మొత్తం ఎనిమిది వికెట్లు తీసి.. మరోసారి నంబర్-1 టెస్ట్ బౌలర్గా నిలిచాడు. మరోవైపు.. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్లో 161 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన టీమిండియా యువ ఓపెనింగ్ బ్యాట్స్మెన్ యశస్వి జైస్వాల్ ర్యాంకింగ్స్లో ముందుకొచ్చాడు. ఐసీసీ టెస్టు బ్యాట్స్మెన్ ర్యాంకింగ్స్లో రెండు స్థానాలు ఎగబాకి జైస్వాల్ రెండో స్థానానికి చేరుకున్నాడు. పెర్త్ రెండో ఇన్నింగ్స్లో విరాట్ కోహ్లీ కూడా సెంచరీ సాధించాడు. దీంతో.. అతను కూడా ర్యాంకింగ్లో దూసుకొచ్చాడు. కోహ్లీ 9 స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరుకున్నాడు. కేఎల్ రాహుల్ ర్యాంకింగ్లో పెర్త్ టెస్టులో అర్ధశతకం సాధించడంతో13 స్థానాలు ఎగబాకి 49వ స్థానానికి చేరుకున్నాడు. రిషబ్ పంత్ ఆరో స్థానంలో కొనసాగుతుండగా.. తొలి టెస్టు ఆడలేకపోయిన శుభ్మన్ గిల్ ర్యాంకింగ్స్లో ఒక స్థానం కోల్పోయాడు. గిల్ 17వ స్థానానికి పడిపోయాడు. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. అతను ర్యాంకింగ్లో ఎలాంటి మార్పు జరగలేదు. రోహిత్ 26వ స్థానంలో కొనసాగుతున్నాడు.బౌలర్ల టెస్ట్ ర్యాంకింగ్ గురించి మాట్లాడితే.. బుమ్రా మరోసారి టెస్ట్ బౌలర్గా నెంబర్-1 నిలిచాడు. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్లో ఐదు వికెట్లు, రెండో ఇన్నింగ్స్లో మూడు వికెట్లు పడగొట్టిన బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా కూడా ఎంపికయ్యాడు. దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబడ రెండో స్థానానికి దిగజారగా, ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హేజిల్వుడ్ మూడో స్థానానికి పడిపోయాడు. పెర్త్ టెస్టులో రవిచంద్రన్ అశ్విన్ ఆడనప్పటికీ.. ర్యాంకింగ్స్లో ఒక స్థానం సంపాదించి నాలుగో ర్యాంక్కు చేరుకున్నాడు. రవీంద్ర జడేజా ఒక స్థానం దిగజారి ఏడో స్థానానికి చేరుకున్నాడు. పెర్త్ టెస్టులో మొత్తం ఐదు వికెట్లు తీసిన మహ్మద్ సిరాజ్ ర్యాంకింగ్స్లోనూ మూడు స్థానాలు ఎగబాకి 25వ ర్యాంక్కు చేరుకున్నాడు.

## ఐపీఎల్ మెగా వేలంలో అన్‌సోల్డ్..
### నేడు ప్రపంచంలో ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ నమోదు



రెండు రోజుల క్రితం జరిగిన ఐపీఎల్మెగా వేలంలో అమ్ముడుపోని యువ ప్లేయర్.. సంచలన రికార్డ్ బ్రేక్ చేశాడు. టీ20లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ప్లేయర్గా యువ ప్లేయర్ గా ఉర్విల్ పటేల్ నిలిచాడు. వివరాల్లోకి వెలితే.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఈ ఫాస్టెస్ట్ టీ20 సెంచరీ నమోదైంది. త్రిపురతో జరుగుతున్న మ్యాచ్ లో గుజరాత్ జట్టుకు చెందిన బ్యాటర్ ఉర్విల్ పటేల్ ఏకంగా 28 బంతుల్లో సెంచరీ నమోదు చేసి టీ20లలో వేగవంతమైన సెంచరీని నమోదు చేసుకున్నాడు. కాగా గతంలో ఈ రికార్డు భారత స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ పేరు మీద ఉంది. ఆయన 32 బంతుల్లోనే సెంచరీ నమోదు చేయగా.. ఈ రికార్డును ఉర్విల్ 28 బంతుల్లో బ్రేక్ చేశాడు. దీంతో ఈ మ్యాచులో గుజరాత్ జట్టు ఏకంగా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే ఇంత టాలెంట్ ఉన్న ఈ యువ ప్లేయర్ ను వేలంలో ఏ జట్టు కొనకపోవడంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్..
## మూడో గేమ్‌లో విజయం సాధించిన గుకేశ్




సింగపూర్: ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్లో భారత యువ గ్రాండ్మాస్టర్ గుకేశ్ () మూడో గేమ్లో విజయం సాధించాడు. డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)తో జరిగిన గేమ్లో తెల్లపావులతో ఆడిన గుకేశ్ 37 ఎత్తుల్లో పైచేయి సాధించాడు. ఫలితంగా టోర్నీలో భారత ఆటగాడు 1.5 - 1.5 పాయింట్లతో లిరెన్ను సమం చేశాడు. సోమవారం జరిగిన తొలి గేమ్లో తెల్లపావులతో ఆడి ఓటమిపాలైన గుకేశ్.. మంగళవారం రెండో గేమ్లో నల్లపావులతో ఆడి వుంజుకున్నాడు. రెండో గేమ్ కేవలం 23 ఎత్తుల్లో డ్రాగా ముగిసింది. ఈ ప్రపంచ టైటిల్ మ్యాచ్లో 14 రౌండ్లు ఉంటాయి. టోర్నీలో మొదట 7.5 పాయింట్లకు చేరుకున్న ఆటగాడు విజేతగా నిలుస్తాడు. ఒక గేమ్లో విజయం సాధిస్తే ఒక పాయింట్ ఇస్తారు. గేమ్ డ్రా అయితే ఇద్దరు ఆటగాళ్లకు 0.5 పాయింట్లు కేటాయిస్తారు.

